page 10_01 page 10.qxd 10-04-2026 PM 11:16 Page 1



# భూములు పొందిన కంపెనీలు.. పనులు ప్రారంభించాలి

: జీ.యం, జెడ్.యంల సమీక్షా సమావేశంలో మంత్రి టీజీ భరత్ గుప్తా



**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పరిశ్రమలు వేగంగా స్థాపించబడేలా అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా సూచించారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో ఉత్తర మండలానికి చెందిన జిల్లాల జీ.యంలు, జెడ్.యంలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పెట్టుబడులు, ప్రగతిలో ఉన్న పరిశ్రమలపై విభాగాల వారీగా చర్చించారు. పరిశ్రమల ద్వారా కలుగుతున్న ఉపాధి అవకాశాల వివరాలను నిరంతరం నమోదు చేయాలని మంత్రి ఆదేశించారు. పారిశ్రామిక పార్కుల్లో ఆక్రమణలు ఉంటే వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా భూములు పొందిన కంపెనీలు తప్పనిసరిగా పనులు ప్రారంభించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. ఎంఓయూలు చేసుకున్న సంస్థలు త్వరగా స్థాపన దశకు చేరుకునేలా క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలని మంత్రి పేర్కొన్నారు. పరిశ్రమల స్థాపనలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# అద్దె భవనాలలో.. అంగన్వాడి..!



- కూలడానికి సిద్ధంగా భవనం
- చెత్తమయంగా ప్రాంగణాలు
- పాముల సంచారం..
- భయాందోళనలో పిల్లలు

**ప్యాపిలి ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** మహిళ శిశు సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన అంగన్వాడి కేంద్రాలు నిర్వీర్యంగా మారుతున్నాయి. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాన పథకాలు మాత్రం ఘనంగా ఉన్నప్పటికీ ఆచరణలో కనిపించడం లేదు. మూడు సంవత్సరాల చిన్నారులకు పాఠశాల విద్యను అలవాటు చేయడం కోసం అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అంతేకాకుండా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అవసరమైన పోషక ఆహారాన్ని పంపిణీ బాధ్యత, అంగన్వాడి కేంద్రాలకు అప్పగించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే అంగన్వాడి కేంద్రాలకు సినిమా కష్టాలు తప్పడం లేదు. పల్లె సీమలలో నిర్వహించే అంగన్వాడి కేంద్రాలు అద్దె భవనాల్లో మగ్గుతున్నాయి. సమస్యల మయంలో కొట్టు మిట్టాడుతున్న అంగన్వాడి కేంద్రాలపై ప్రభాతవార్త కథనం. మండలంలో అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. గ్రామాలలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాల్లో కొనసాగుతున్నాయి. మండలంలోని గుడిపాడు గ్రామంలో ఎస్సీ కాలనీలోని ఒకటవ సెంటర్ అంగన్వాడి కేంద్రాన్ని అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. అంగన్వాడి కేంద్రం పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీ నీరు ప్రవహించడం వల్ల మురికి కూపంగా మారింది. అదేవిధంగా చెత్తాచెదారంతో మూడు రోజుల క్రితం అంగన్వాడి కేంద్రంలోకి పాము వచ్చినట్లు స్థానికులు తెలిపారు. అంగన్వాడి కేంద్రంలోకి పాము రావడం వల్ల పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అద్దె భవనంలో నడుస్తున్న అంగన్వాడి కేంద్రంలో కనీస సౌకర్యాలు కూడా లేని దుస్థితి నెలకొంది. అంగన్వాడి కేంద్రం పరిసర ప్రాంతాలు దోమలకు నిలయాలుగా మారడం వల్ల పిల్లలు విష జ్వరాలు, అంటువ్యాధుల బారిన పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ కాలువల మీదనే ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని అద్దె భవనంలో నిర్వహించడంపై ప్రజల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అంగన్వాడి కేంద్రానికి సొంత భవనాన్ని ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవిస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి సొంత భవనాన్ని నిర్మించాలని ప్రజల కోరారు.



# కష్టకాలంలో..జెండా పట్టిన.. నాయకులకు.. న్యాయం జరిగేనా..?



- వైసీపీ నుంచి వచ్చిన వారికే ప్రాధాన్యం
- సీనియర్ నాయకులను పట్టించుకోని నాయకత్వం
- రాజీనామాలకు సిద్ధపడుతున్న సీనియర్ నాయకులు



**వైసీపీ ఐదేళ్ల పాలనలో టీడీపీని దెబ్బ కొట్టడానికి జగన్ ఎన్ని విశ్వప్రయత్నాలు చేసినా పార్టీని క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, సీనియర్ నాయకులు బతికించుకుంటూ వచ్చారు. జగన్ అరాచక పాలనతో నేతలే భయపడి దాక్కునే పరిస్థితి వచ్చింది. కొందరు కార్యకర్తలు మాత్రం భయపడకుండా పార్టీని అధికారంలోకి తెచ్చుకునే వరకు జెండాను దించకుండా పనిచేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చి ఏళ్లతరబడుతున్నా.. నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలను, సీనియర్ నాయకులను పట్టించుకునే వారు కరువయ్యారని అసమ్మతి స్వరాలు వినిపిస్తున్నాయి.**

**ఎమ్మిగనూరు ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

**ఏలాంటి గుర్తింపు లేదు..?**

పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తికాబోతుంది. ఇప్పటికీ పార్టీలో పదవుల్లో సీనియర్ నాయకులకు అప్పగించపోవడం.. ముక్కు మోహం తెలియని వారికి జెండా పట్టని వారికి పదవులు అప్పగించిన తీరుపై పార్టీ క్యాడర్ అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఎంతో కష్టపడి పార్టీని అధికారంలోకి తెచ్చుకుంటే కనీసం పార్టీ పదవుల్లో కూడా తమకు న్యాయం జరగకపోతే ఎలా అని కొందరు ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకత్వం ఆవేదన చెందుతున్నారు. పార్టీలో ఎలాంటి హోదా లేకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో గానీ బయట గానీ తమకు ఎలాంటి గుర్తింపు లేదని వాపోతున్నారు.

**పార్టీలో సమన్వయలోపం..!**

టీడీపీలో గ్రూపులు ఉన్నప్పటికి గెలించిందంటే పటిష్టమైన చెక్కు చెదరని ఓటు బ్యాంకు ఉండటమే. కారణం, పార్టీలో ఉన్న గ్రూపు నాయకత్వం మధ్య సమన్వయలోపం కొనసాగుతోంది. ఎమ్మెల్యే అనుచర వర్గంతోపాటు పార్టీతో మొదటి నుంచి ఉన్న ఇతర నాయకత్వంలోని క్యాడర్ కూడా ఉంది. వారంతా పార్టీ కోసం పనిచేసిన వారే. అలాంటి వారు పార్టీ అధికారంలోకి వస్తే తమకు ఎక్కడో ఒకచోట స్థానం దక్కుతుందని ఆశించారు. ఇప్పుడా ఆ ఆశలు సన్నగిల్లుతున్నాయని బహిరంగంగా వాపోతున్నారు. పార్టీలు మారకుండా టీడీపీతో దశాబ్దాలుగా ఉన్నవారి కంటే.. పార్టీలు మారినా ఒక వర్గం వారికే ప్రాధాన్యత ఉంటు విమర్శిస్తున్నారు.

● వివరాలు 2లో

# కాంట్రాక్టులు మారితే.. జీతాలు మాయం..!

: వర్కర్లకు న్యాయం ఎక్కడ..?
: కాంట్రాక్టర్ మార్పులతో జీతాల గందరగోళం
: 15 నెలలుగా జీతాలు లేక కార్మికుల ఆర్థిక సంక్షోభం
: 8 గ్రామాల నీటి సరఫరా భవిష్యత్తుపై ఆందోళన



**ఎమ్మిగనూరు టౌన్,ఏప్రిల్10,ప్రభాతవార్త:** సమగ్ర రక్షిత తాగునీటి పథకంలో కాంట్రాక్టర్ల మార్పులు కార్మికుల జీవితాలను సంక్షోభంలోకి నెట్టుతున్నాయి. గుడికల్ కేంద్రంగా నడుస్తున్న ఈ పథకం ద్వారా 8 గ్రామాలకు తాగునీరు సరఫరా జరుగుతున్నప్పటికీ, ఆ వ్యవస్థను నడిపిస్తున్న వర్కర్లు 15 నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుడికల్, మాసమందొడ్డి, కందనాతి, శ్రీరామ్ నగర్, నాగలాపురం, మసీదుపురం, కడివెళ్ల, వెంకటగిరి గ్రామాలకు ఈ పథకం ద్వారా నీటి సరఫరా జరుగుతోంది. వేసవి తీవ్రత పెరిగిన సమయంలో ఈ సమస్య మరింత తీవ్రమవుతోంది. చెరువు వద్ద వెంకటేష్, రామాంజి, హనుమంతు, శ్రీకాంత్, కాలువ వద్ద మల్లికార్జున, చిన్న హనుమంతు, లైన్ మెన్‌లుగా నాగరాజు, వీరేష్, నరసింహులు పనిచేస్తున్నారు. మొత్తం 10 మంది కార్మికులు ఈ పథకానికి వెన్నెముకగా నిలుస్తున్నారు. మోటార్లు నడపడం, పైప్‌లైన్ లీకేజీలను సరిచేయడం, ట్యాంకులకు నీరు నింపడం వంటి కీలక పనులు వీరి బాధ్యత. ఈ పథకంలో వేతనాలు కాంట్రాక్టర్ ద్వారా చెల్లించాల్సి ఉన్నప్పటికీ, కాంట్రాక్టర్లు మారే సమయంలో పాత బాకీలు గాలిలో కలిసిపోతున్నాయని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఏడాది లేదా రెండేళ్లకోసారి కాంట్రాక్టులు మారుతుండటంతో, కొత్త కాంట్రాక్టర్ పాత బాకీలను పట్టించుకోకపోవడం వల్ల వర్కర్లు నష్టపోతున్నారు. కాంట్రాక్టర్‌కు బిల్లులు ఆలస్యంగా రావడం, ఆమోదంలో జాప్యం జరగడం, వచ్చిన బిల్లులు కూడా వర్కర్లకు సకాలంలో చేరకపోవడం వంటి సమస్యలు వరుసగా ఎదురవుతున్నాయి. దీంతో 15 నెలలుగా జీతాలు లేక కార్మికులు అప్పుల పాలై జీవనం సాగిస్తున్నారు. మాగోడును అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందన లేదు. కాంట్రాక్టర్ దగ్గర అడిగితే బిల్లులు రాలేదంటారు.. అధికారుల దగ్గర అడిగితే కాంట్రాక్టర్ విషయం అంటారు. మేమెవరిని అడగాలి?"అని వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము జీతాలు రాలేదని నీళ్లు ఆపితే 8 గ్రామాల ప్రజలు దాహంతో అల్లాడిపోతారు కాబట్టి ఇంతకాలం ఓపిక పట్టాం. కానీ ఇకపై వెంటనే జీతాలు ఇవ్వకపోతే నీటి సరఫరాను నిలిపివేసి గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ కార్యాలయం ఎదుట కుటుంబాలతో కలిసి ధర్నా చేస్తాం అని కార్మికులు హెచ్చరించారు.

## పారిశుద్ధ్య పనులపై ఆకస్మిక తనిఖీ

**వెల్దుర్తి,ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పోలీస్ స్టేషన్ సమీపంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తు న్నపారిశుద్ధ్య పనులపై శుక్రవారం డిప్యూటీ ఎంపీడీవో రవి కిషోర్ ఆకస్మిక తనిఖీ చేశారు. డిప్యూటీ ఎంపీడీవో రవి కిషోర్ ఈవో లక్ష్మీ నాథ్ తో కలిసి అక్కడకు చేరుకొని పారిశుధ్య కార్మికులకు తగు సూచనలు చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా ఎప్పటికప్పుడు చెత్తాచెదారాన్ని తీసుకెళ్లాలన్నారు. మురికి కాలువలను శుభ్రం చేసి పిచికారి మందును పిచికారి చేయాలని అన్నారు. పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు



# మైనర్ బాలికపై.. అత్యాచారయత్నం..!

: నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించిన స్థానికులు
: బనగానపల్లెలో దారుణ ఘటన.. యువకుడిపై కేసు నమోదు




**బనగానపల్లె, ఏప్రిల్ 10 ప్రభాత వార్త:** బనగానపల్లె పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం దారుణ ఘటన చోటుచేసుకుంది. కూలి పనులకు వెళ్లిన తల్లిదండ్రులను కలిసేందుకు వెళ్తున్న అక్కా తమ్ముడు పై ఓ యువకుడు దాడికి పాల్పడినట్లు సమాచారం. సీఎంఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలోని బనగానపల్లె-పాణ్యం రహదారి వద్ద ఈ ఘటన జరిగినట్లు తెలిసింది. బాధిత బాలికను బలవంతంగా సమీపంలోని బ్రిడ్జి కిందకు తీసుకెళ్లి అత్యాచారయత్నానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ సమయంలో బాలిక కేకలు వేయడంతో ఆమె తమ్ముడు వెంటనే స్పందించి రోడ్డుపై వెళ్లేవారికి సమాచారం అందించాడు. దీంతో స్థానికులు ఘటన స్థలానికి చేరుకుని నిందితుడిని పట్టుకుని దేహశుద్ధి చేసి అనంతరం పోలీసులకు అప్పగించారు. బాలికను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్య చికిత్స అనంతరం తల్లిదండ్రులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కొండపేటకు చెందిన తేజోందర్ (19) అనే యువకుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# సోషల్ మీడియా ద్వారా.. ప్రచారం



**కర్నూలు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాలను సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. సమాజంపై ప్రభావం చూపే శక్తి సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లలో ఉన్నందున, వారు సమాజానికి సరైన దిశానిర్దేశం చేయాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, విజయ గాథలను ప్రజలకు చేరవేయడంతో పాటు బాల్య వివాహాలు, అక్షరాస్యత పెంపు, బహిరంగ మల విసర్జన నిర్మూలన వంటి సామాజిక సమస్యలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల్లో చైతన్యం పెంచే విధంగా సమాచారాన్ని సులభంగా అర్థమయ్యే రూపంలో అందించాలని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేయాలని, దీనివల్ల భూమి సారవంతం పెరిగి మెరుగైన దిగుబడులు సాధ్యమవుతాయని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే బాధ్యతను సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు తీసుకోవాలని, సమాజ అభివృద్ధి, విద్యా విస్తరణ, సామాజిక సమస్యల పరిష్కారంలో వారు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ పాల్గొన్నారు.

# ప్రజలకు వైద్యసదుపాయాలు మెరుగుపరచడం కోసం ఆరోగ్యకేంద్రం

– ఎంఎల్ఏ గిత్త జయసూర్య



**పగిడ్యాల, ఏప్రిల్ 10,ప్రభాతవార్త :** ప్రజలకు వైద్యసదుపాయాలు మెరుగుపరచడం కోసం ఆరోగ్యకేంద్రము నిర్మాణం చేపట్టడం జరుగుతుందనీ ఎంఎల్ఏ గిత్త జయసూర్య అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురంలో శుక్రవారం రూ.360000 లుతో నూతనంగా నిర్మించబోయే ఆరోగ్యకేంద్రం ఎంఎల్ఏ గిత్త జయసూర్య భూమి పూజచేశారు. ఈ సందర్బంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ గ్రామ ప్రజల యోగక్షేమాలు బాగుండాలనే లక్ష్యంతో కూమమి ప్రభుత్వం పేదల కోసం ప్రత్యేకంగా నిదులు కేటాయిస్తోందన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామనీ, నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తిచేయాలనీ సంబంధిత అధికాలను ఆదేశించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి సిఎం ఆర్ఎఫ్ ద్వారా లక్ష్మాపురం , గణపురం గ్రామానికి చెందిన బొబ్బిటి జయరాంరెడ్డికి రూ. 47726లు, యం.సలీంబాష కు రూ. 25000లు శంకరమ్మ కు రూ. 42000లు మంజూరైన చెక్కులను అబ్దిదారులకు కూటమి నాయకులతో కలిసి ఎంఎల్ఏ గిత్త జయసూర్య పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ అందుతున్న సేవలపై ఆరా తీసిన ఎంఎల్ఏ ముఖ్యంగా చిన్న పిల్లల ఆరోగ్యం , పౌష్టికాహారం పంపిణీ తీరును స్వయంగా అడిగి తెలుసు కున్నారు. అంగన్వాడీ కేంద్రాలల్లోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరాముడు, ఎంపిడిఒ శ్రీమతి సుమిత్రమ్మ, వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్, టిపిడి మండల కన్వీనర్ మహేశ్వరెడ్డి, టిడిపి నంద్యాల పార్లమెంటు యువనాయకులు మద్దిలేటిగౌడు, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి గోవిందు, సమీన్ (సిఎం) తలారి అయ్యన్న, భూషిగౌడు, స్వామన్న, పుష్పరాజు, ముగ్గుస్వామన్న, పొట్టేన్న, చంద్రేస్, గ్రామపెద్దలు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# మానసిక వేదనతో.. కౌలురైతు మృతి..!

- ఐదు ఎకరాలు కౌలుకు సాగు చేసిన రైతు
- పంటలు పండక పోవడంతో రైతు అప్పులపాలు
- కౌలురైతుకు రూ.10 లక్షలు అప్పులు



**మంత్రాలయం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త;** సొంతంగా సెంటు భూమి కూడా లేని రైతు తన కుటుంబాన్ని పోషించుకునేందుకు భూమిని కౌలుకు తీసుకున్నాడు. అయితే వరుసగా పంటలు సరిగా పండకపోవడంతో రైతు తీవ్ర అప్పుల పాలయ్యాడు. ఈ అప్పులు ఎలా తీర్చాలో తెలియక తీవ్ర మానసిక వేదనకు గురై రైతు మృతి చెందాడు. వివరాల మేరకు మండలంలోని వగరూరు గ్రామానికి చెందిన రైతు బోయ నరసింహులు(40)కు సొంతంగా పొలం లేదు. తన కుటుంబ పోషణ నిమిత్తం ఐదు ఎకరాలు పొలాన్ని కౌలుకు తీసుకుని సాగుచేశాడు. పంటలు ఆశించిన స్థాయిలో పండకపోవడంతో రైతు అప్పుల పాలయ్యాడు. రైతుకు సుమారు రూ.10 లక్షలు అప్పులు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ అప్పులు ఎలా తీర్చాలో తెలియక తీవ్ర మానసిక వేదనకు గురై బాధపడుతుండేవారు. మానసిక వేదనతో రైతు శుక్రవారం మృతిచెందాడు. మృతి చెందిన రైతుకు భార్య గోవిందమ్మ, ఆరుగురు ఆడపిల్లలు ఉన్నారు. మృతిచెందిన కౌలురైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# చేపల వేటకు వెళ్లి.. శవమైనాడు

**నంద్యాల, ఏప్రిల్ 10,ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల పట్టణంలోని పొన్నాపురము కాలనీ వద్ద ఉన్న కేసి కాల్వ వద్ద విషాదము చోటు చేసుకుంది. చేపల కోసం వెళ్లి బాలుడు ఏకంగా శవమై తేలాడి. పూర్తి వివారలలోకి వెళ్లితే కాలనీకి చెందిన సాహెల్ (15) గురువారము మద్యహ్నము తన స్నేహితులతో కలిసి చేపలు పట్టడానికి వెళ్లాడు అయితే రాత్రి అయిన ఇంటిక రాకపోవడముతోతల్లిదండ్రు మదన పడి చట్లు పక్కల ఉన్నావారిని విచారించగ చేపల కోసం వెళ్లామని అయితే మీ వాడు కలు సారీ కెసిలోపడి పోయాడని చెప్పడము జరిగింది. దీనితో రాత్రి అంతా కెసిలో గాలించిన కనిపించలేదు. అయితే శుక్రవారము ఉదయం కెసి అనుకుని ఉన్న చెక్ డ్యాం వద్ద శవమైన కనిపించాడు. చేపల వేట తెచ్చిన తంటా ఏకంగా నిండుప్రాణాలే



పోయాయి. పోలీసులుకేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.

# చెత్త శుద్ధీకరణ త్వరితగతిన పూర్తిచేయాలి

**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** నగరంలో ఘనవ్యర్థాల శాస్త్రీయ నిర్వహణలో భాగంగా గార్గేయపురం డంప్‌యార్డులో నిల్వ ఉన్న లెగసి వ్యర్థాలను బయో మైనింగ్ ప్రక్రియ ద్వారా త్వరితగతిన పూర్తిచేసి భూభాగాన్ని పునర్వియోగా నికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా.ఏ సిరి అధికారులను అదేశించారు. శుక్రవారం ఆమె నగరపాలక కమిషనర్ పి విశ్వనాథ్ మున్సిపల్ పబ్లిక్ అధికారులతో కలిసి దేవనగర్‌లో మురుగుశుద్ధి కేంద్రం (ఎస్టీబి) గార్గేయపురం డంప్‌యార్డును పరిశీలించారు. గార్గేయపురం డంప్‌యార్డులో సుమారు 15 ఎకరాల్లోపేరుకుపోయిన లెగసి వ్యర్థాలపై బయోమైనింగ్,



బయోరిమిడియేషన్ వేగవంతం చేసి మెటీరియల్‌ను శాస్త్రీయంగా వర్గీకరించి వినియోగించాలన్నారు. అనంతరం వేస్ట్ టూ ఎనర్జీ యూనిట్ మెటీరియల్ రికవరీ పెసిలిటి (ఎంఆర్ఎఫ్) ప్లాంట్ స్థాపనకు కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలుదిశకు తీసుకెళ్లాలని అదేశించారు. దేవనగర్ వద్ద మురుగుశుద్ధి కేంద్రం నిర్వహణ, స్టాండర్డ్ అపరేటింగ్ ప్రొసిజర్ (ఎస్ఓపీ) ప్రకారం మెరుగుపరచాలని ట్రీటెడ్ వాటర్ నాణ్యత నిరంతరం మానిటరింగ్ చేయాలని సూచించారు. అదేవిధంగా సంబంధిత మౌలిక వసతుల నిర్వాహణ బాధ్యతలను త్వరలో పబ్లిక్ హెల్త్ విభాగం నుండి కార్పొరేషన్ బదిలీచేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈఈ గుర్రప్ప, డీఈయులు వెంకటేశ్వర్లు, ఏఈ నాగేశ, ఎస్ఈ రమణమూర్తి, కార్యదర్శి నాగరాజు, ఎంఈలు గిరిరాజ్, డిఈఈ పవన్, ఏఈవ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో..జెండా పట్టిన..నాయకులకు.. న్యాయం జరిగేనా..?

**(మొదటి పేజీ తరువాయి ) :** ఊరించి ఉసూరుమనిపించారు..? ఖీఎన్నో ఏళ్లుగా కష్టపడ్డాం.. ఎన్నికల ముందు మాకు ఎన్నో హామీలిచ్చారు. పదవులు ఇస్తామన్నారు.. ఈ క్రమంలో ప్రజాప్రతినిధిని దగ్గరుండి గెలిపించాం.. కానీ ఇప్పుడు పదవులూ లేవు, ఆదాయమూ లేదుఖీ అంటూ కూటమి సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కోసం కష్టపడ్డామని.. అప్పులు చేసి ఖర్చు పెడితే ఇప్పుడా అప్పులకు వడ్డీలు కడుతున్నామని సామాజిక వర్గానికే చెందిన ఒక నాయకులు వాపోతున్నారు. ఖీఆదాయమొచ్చే పనులు ప్రజాప్రతినిధి అనుచరులకు, కష్టం మాకాఖీ అంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. అందుకే ఎమ్మెల్యే పాల్గొంటున్న సమావేశాలకు వెళ్లడం లేదని మరో నాయకుడు తెగేసి బయట చెప్పుకుంటున్నాడు. కేడర్ ఎవరూ ఇష్టంగా పనిచేసేందుకు ముందుకు రావడం లేదని, ప్రజాప్రతినిధి వ్యవహార శైలే కారణమని మైనార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజీనా(డా)మా నా..? ఎమ్మిగనూరు టీడీపీ కీ మాజీ కౌన్సిలర్, వార్డు ఇంచార్జ్ రాజీనామా అంటూ సోషల్ మీడియా లో విడియో వైరల్ గా మారింది...ఈ విడియోలో ఎమ్మెల్యే పనితీరుపై టిడిపి సీనియర్ నాయకులు అసంతృప్తి...ఎమ్మెల్యే వైసీపీ వాళ్లకే ప్రాధాన్యత ఇస్తున్నారంటూ ...15 ఏళ్లుగా పార్టీలో కష్టపడి పనిచేసిన విలువ లేదని...పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేసినందుకు గాను ప్రశంస పత్రాన్ని కూడా ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. గెలిచి రెండేళ్లయిన ఇంటి వద్దకు రానివ్వకుండా, ఎమ్మెల్యే గాని ఎమ్మెల్యే పీఏ గాని ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. పార్టీలో పనిచేయని ఒకరిద్దరి తప్పుడు సలహాల వల్ల పార్టీకి నష్టం చేకూరే అవకాశం ఉందని...ఎమ్మిగనూరు టీడీపీలో సీనియర్లకు ప్రాధాన్యత లేదని గత రెండు రోజులుగా సోషల్ మీడియా లో విడియో వైరల్ అవుతుంది. దీంతో వాస్తవంగా రాజీనామా చేస్తారా.. లేక ఎమ్మెల్యే స్పందించాలని రాజీనామా పేరుతో డ్రామా ఆడుతున్నారా..? అని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎందుకంటే గతంలో కూడ కొంతమంది టిడిపి నాయకులు రాజీనామా చేసి వెళ్లిపోయారు గనుక. ఈయన కూడ వాస్తవంగా రాజీనామా చేస్తాడో.. లేదో..? వేచిచూడాల్సిందే మరి.

## ధనుంజయుడి కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుంది

**గోనెగండ్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నమరీవీడు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన టీడీపీ గ్రామ ఆర్గనైజింగ్ కార్యదర్శి బోయ ధనుంజయనాయుడు మృతి పార్టీకి తీరని లోటని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ చంద్రశేఖర్,మండల కన్వీనర్ తిరుపతయ్యనాయుడు, రమణ అన్నారు. శుక్రవారం ధనుంజయనాయుడు మృతి చెందిన విషయంను తెలుసుకున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ చంద్రశేఖర్,టీడీపీ మండల నాయకులు చిన్నమరీవీడు గ్రామంలోని మృతుని గృహాన్ని చేరుకొని మృతి చెందిన ధనుంజయనాయుడి దేహంపై టీడీపీ జెండాను కప్పి శ్రద్ధాంజలి ఘటించారు.మృతుని కుటుంబానికి పార్టీ అన్నివేళల అండగా ఉంటుందని తెలిపారు. కుటుంబసభ్యులను ఓదార్చారు దహనసంస్కారాలకు రూ.10వేలు ఆర్థిక సహాయ అందజేశారు.ఈ కార్య క్రమంలో మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి

**గోనెగండ్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన గోనెగండ్లలో ఈ వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసలరెడ్డి ఎస్ఎస్ ట్యాంక్ కాంట్రాక్టర్ చంద్రశేఖర్‌కు సూచించారు.శుక్రవారం ఎస్ఎస్ ట్యాంక్‌కు ఎల్లెల్సీ నీరు చేరుతు ందా లేదా అని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఏఈ శ్రీనివాసలరెడ్డి మాట్లాడుతూ ఎల్లెల్సీ నీరు ఇంకా 10 నుంచి 15 రోజుల పాటు వస్తాయి.ఆ సమయంలో ఎస్ఎస్ ట్యాంక్‌ను ఆ నీటితో నింపుకోవాలని అవసర ం అయితే ప్రత్యేక మోటర్‌లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జూన్ చివరి వరకు నీరు గ్రామానికి సరిపోతే ఇక అంతలోపు తుంగభద్ర డ్యామ్ నీరు విడుదల అవుతాయని ఇక గ్రామాలకు నీటి ఇబ్బంది ఉండదని తెలిపారు. ఫిల్టర్ బెడ్స్ సరిగా పనిచేస్తు న్నాయా లేదా,నీటిని శుబ్రపరిచే గ్యాస్ నిల్వ ఉందా లేదా అని కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.

## మాతా శిశు అభివృద్ధికి పౌష్టికాహారం అవసరం..

**చాగలమర్రి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** మాతా శిశు సంరక్షణ, వారి అభివృద్ధికి పౌష్టిక ఆహారం తప్పక అవసరమని మల్లె వేముల గ్రామం హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మండల సూపర్వైజర్ సుశీల ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చిన్నపిల్లలకు మొబైల్ దూరంగా ఉంచాలన్నారు. పిల్లల మానసిక శారీరక పరిపక్వత కోసం చెడు ప్రభావం చూపే వాటిని దూరంగా ఉంచాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టిక ఆహారాన్ని తప్పకుండా తీసుకోవాలన్నారు. ఇంకా బయట, ఆడుకునేందుకు అవకాశం ఇస్తే మానసికంగా శారీరకంగా అభివృద్ధి చెందుతారన్నారు. ఎక్కువ సమయాన్ని చిన్న పిల్లలతో గడిపితే వారి మానసిక పరిపక్వత పెంపొందించబడుతుంది అన్నారు. గర్భవతులు బాలింతలు, చంటి బిడ్డ తల్లులు ఆరోగ్య కార్యకర్తలు అందించే టీకాలను తప్పకుండా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు, పూర్వ ప్రాథమిక విద్యార్థులు, చిన్నారులు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం

**వెల్దుర్తి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా పరిషత్ సీఈవో రమణారెడ్డి అన్నారు. మండలంలోని కలుగొట్ల కృష్ణాపురం గ్రామాల్లో వెల్దుర్తి ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డితో కలిసి పారిశుధ్య పనులను ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డును ఆకస్మిక తనిఖీ చేశారు. త్రాగునీటి ట్యాంకును పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు దేవమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.




## బాల్య వివాహాల నివారణకు ప్రచార రథం

**ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** బాల్య వివాహాలు మరియు కౌమార గర్భాల నివారణ లక్ష్యంగా బాల్య వివాహ విముక్తి ప్రచార రథం" ద్వారా కళాజాత బృందాల నాటికలు, పాటలు ఎమ్మిగనూరులో ప్రజలను ఆకట్టుకున్నాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరులో శుక్రవారం ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి పి. విజయ నేతృత్వంలో, సీడీపీఓ సఫరున్నిసా బేగం ఆధ్వర్యంలో కళాజాత బృందాలు సోమప్ప సర్కిల్ పరిధిలో ప్రదర్శనలు నిర్వహించారు. బాల్య వివాహాలు, కౌమార గర్భాల వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక సమస్యలను నాటికలు, నినాదాలు, పాటల రూపంలో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, కర్నూలు జిల్లా కౌమార గర్భాల విషయంలో రాష్ట్రంలో రెండో స్థానంలో ఉండటంతో కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి ప్రతి మండలంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి గ్రామాల్లో ఈ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా బేటీ బచావో – బేటీ పడావో" సందేశంతో కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు, బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, రామస్వామి, కర్నూలు డీసీపీఓ శారద, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది మేరీ స్వర్ణలత, శ్వేతా కీర్తి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు నాగలక్ష్మి, భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



## జనగణన పై శిక్షణ

**చాగలమర్రి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** జనగణన పై శిక్షణ కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి, డిప్యూటీ ఎంపీడీవో తాహిర్ హుస్సేన్ శుక్రవారం ఎంపీడీవో ప్రాంగణంలో సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్యూమారేటర్లు చేయవలసిన విధులపై తెలియజేశారు. రికార్డులలో తప్పుడు నమోదు కార్యక్రమాలు చేయకూడదని తెలియజేశారు. జాగ్రత్తగా సేకరించే విధంగా ఉండాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, తదితర శాఖ సిబ్బంది ఉన్నారు.



## సిఎం చంద్రబాబు నాయుడును కలిసిన ఏవి సుబ్బారెడ్డి

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రాష్ట్ర సచివాలయ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సీనియర్ టీడీపీ నాయకులు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఎవి సుబ్బారెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు.



## మోడల్ స్కూల్లో 12న ప్రవేశ పరీక్ష..

**కోసిగి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** కోసిగి మండలంలో గల ఏపి మోడల్ స్కూల్లో 6వ తరగతిలో చేరేందుకు ఏప్రిల్ 12వ తేదిన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ సుందర్ కుమార్ తెలిపారు..ఈ పరీక్షను రాసేందుకు 180 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని, అయితే ప్రభుత్వం ఈ పాఠశాలకు సంబంధించి కేవలం 60 సీట్లను మాత్రం పరిమితం చేసిందనా న్నరు..కాగా ప్రవేశ పరీక్షలు కోసిగిలోని ఏపి మోడల్‌స్కూల్ ప్రాంగణంలోనే జరుగుతాయని ఉదయం 10 గంటలకు పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.. అయితే విద్యార్థులు ఉదయం 9 గంటల కల్లా పాఠశాలకు చేరుకోవాలని, హాల్ టికెట్లు ఆన్‌లైన్‌లో ఈ నెల 5వ తేది నుండే ఉంచారని వాటిని డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షకు తీసుకురావాలని సూచించారు..హాల్ టికెట్లు తీసుకుని రాకపోతే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని దీనిని గమనించి విద్యార్థుల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని కోరారు..

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తెలుగుగంగ ఆయకట్టు రబి కింద రైతన్నలకు సాగునీరు అందిస్తామని గతంలో రైతుసోదరులకు ఇచ్చిన హామి మేరకు తెలుగుగంగ ఆయకట్టు ద్వారా రైతన్నలకు సాగునీరు అందించిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియకు సాగనీటి సంఘాల అధ్యక్షులు, డిస్ట్రిబ్యూటరీ చైర్మన్‌లు, డీసీసీ చైర్మన్‌లు యమ రమణారెడ్డి, మర్రిపల్లె పాపిరెడ్డి, కృష్ణాపురం మాజీ సర ్పంచ్ గోపిరెడ్డి, శివారెడ్డి, రఘురాంరెడ్డి, ముత్యాలపాడు రమణారెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని దొర కొట్టాల గ్రామ సమీపంలో 28వ బ్లాక్ వద్ద తెలుగుగంగ కాలువను వారు పరిశీలించారు. వారు మాట్లాడుతూ తెలుగుగంగ ఆయకట్టు కింద సాగునీరు ఇవ్వాలని రైతన్నలు ఎమ్మెల్యేను కోరగా స్పందించిన ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ ప్రత్యేక చొరవచూపి రైతు సోదరులకు సాగునీరు అందించాలని సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. జలవనరుల శాఖ మంత్రితో మాట్లాడి అధికారులను సమన్వయం చేసుకొని తెలుగుగంగ కింద చివరి ఆయకట్టు వరకు సమృద్ధిగా రైతు సోదరులకు నీరు అందించడం జరిగిందన్నారు. మండు వేసవిలో సైతం కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని వారు తెలిపారు. డిఈ రత్నరాజు, ఎస్ మోహన్‌రెడ్డి, క్వాలిటి కంట్రోల్ రామచంద్ర జయచంద్రారెడ్డి, తెలుగుగంగ కెనాల్ లస్కర్‌లు రైతులు పాల్గొన్నారు.



## నీటి భద్రతపై రైతులకు అవగాహన కార్యక్రమం

**పెద్దకడబూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** మండల పరిధిలో హెచ్ మురవని ,దొడ్డిమేకల గ్రామాల్లో జలధర మరియు జల హారతి కార్యక్రమాలలో భాగంగా నీటి భద్రత నీటి సంఘాల బాధ్యత కార్యక్రమం మంత్రాలయం నియోజకవర్గం ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి మరియు రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం నీటి భద్రత రైతు సంఘాల బాధ్యత కార్యక్రమం నిర్వహించారు ఏ ఈ సంజీవ్ కుమార్ మరియు పంచాయతీ ఎనర్జీఎస్ ఈసీ ఖాదర్బాషా సంఘం అధ్యక్షులు ఈడిగ సత్యంలు మాట్లాడుతూ నీటిని కాపాడుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రైతులకు కూడా ఎందుకు సహకరించాలన్నారు నీటిని నిలువ చేయడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఉపయోగపడతాయన్నారు ప్రతి నీటి చుక్క అవసరం గా భావించి నీటిని కాపాడుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో లస్కర్లు ఓబులేష్ అంజనేయ టిడిపి నాయకులు రామలింగ యూనిట్ ఇన్చార్జి దుమ్మల శివన్న చిలక నరసింహులు గ్రామ అధ్యక్షులు చంటన్న బి నర్సింలు బీటీ రామకృష్ణ బీటీ మూర్తి ఫీల్డ్ అసిస్టెంట్ చెన్నకేశవ బోయ వీరేష్ నాగిరెడ్డి ఉప్పర లక్ష్మన్న కంపాడు మునెప్ప స్కూల్ కమిటీ చైర్మన్ దస్తగిరి కొండయ్య లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు అలాగే దొడ్డి మేకల గ్రామం నందు దొడ్డి మేకల నుండి వగరూరు వంక మరియు ఈర్లపాటయ్య వంక చెక్ డ్యాములు కావాలని కోరడమైనది వాళ్ల వినతి పత్రాలు కూడా ఏఈ సంజీవ్ కుమార్ కు అందజేశారు.



## మెడికల్ ఉద్యోగుల నిరసన..

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** మూడవరోజు ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. బాలు నాయక్ ఆధ్వర్యంలో కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గాంధీ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనలు ఈ నెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు కొనసాగుతున్న నేపథ్యంలో, ఈరోజు కార్యక్రమానికి ఏపీ జేఏసీ చైర్మన్ మరియు ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ వి. జవహర్లాల్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సి. కాశన్న ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వి. జవహర్లాల్ మాట్లాడుతూ 12వ వేతన సవరణ ( పి ఆర్ సి), నాలుగు డీఏల బకాయిలు, సిపిఎస్ రద్దు, సమాన పనికి సమాన వేతనం వంటి డిమాండ్లు అన్ని ఉద్యోగులకు వర్తిస్తాయని తెలిపారు. ఈ అంశాలపై రాష్ట్ర జేఏసీ తరఫున బలమైన పోరాటం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అలాగే సర్వజన వైద్యశాలలో నాలుగో తరగతి సిబ్బంది కొరత వల్ల ఉద్యోగులు తీవ్ర పనిఒత్తిడిని ఎదుర్కొంటున్నారని పేర్కొని, సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. మెడికల్ ఉద్యోగుల పోరాటానికి ఏపీ జేఏసీ, కర్నూలు జిల్లా పక్షాన సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ నగర కార్యదర్శి ఎం. రామకృష్ణ, ఉపాధ్యక్షులు సాయిరాం, జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, సంయుక్త కార్యదర్శి కేఎస్‌ఎచ్ కృష్ణుడు, ప్రభుత్వ నర్సెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బంగారి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, ఏపీ హంస నగర అధ్యక్షులు గోవిందు, నగర డీఈసీ సభ్యుడు మద్దయ్యతో పాటు యూనియన్ నాయకులు మల్లికార్జున, ఆదినారాయణ, సుశీలమ్మ, రామేశ్వరమ్మ, భాగ్యమ్మ, గీతా కళ్యాణి, జయలక్ష్మి, లక్ష్మీకాంత్, రాజశేఖర్, రాకేష్, మధు, లోకేష్, రాజు, పరశురాముడు, సూర్యకిరణ్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ బడులను కాపాడుకుందాం..

**బనగానపల్లె, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎన్. ప్రతాప్ ఆధ్వర్యంలో మన ఊరి బడిని కాపాడుకుందాం ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదంతో ప్రచార రథాన్ని ప్రారంభించారు. యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిర్వహించారు. యుటిఎఫ్ నంద్యాల జిల్లా సహాధ్యక్షులు కె. సత్యప్రకాశ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విద్యారంగం సమాజ అవసరాలను తీర్చగలిగే సమర్థ వనరులను తయారు చేయడమే లక్ష్యమని, ఆ లక్ష్యం సాధన ప్రజల సహకారంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాబోయే జూన్ నెలలో కొత్త విద్యా సంవత్సరము ప్రారంభమవుతుందని, బడిఈడు గలిగిన ప్రతి పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ బడుల్లో ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు ఉండి, విద్యార్థులకు మానవత్వం, సామాజిక విలువలు, సమానత్వం, లౌకికవాదం వంటి ముఖ్యమైన అంశాలను బోధిస్తారని వివరించారు. విద్యార్థులను బాధ్యతాయుతమైన భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని, ప్రభుత్వ పాఠశాలలు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ కె.ఎం. నాగరాజు, మండల కార్యదర్శి ఎస్.జె. మధు నాయక్, ఎన్. సతీష్, సహాధ్యక్షురాలు జక్కుల విజయ, ఎం. పుష్పలత, అబ్దుల్లా, షరీఫ్, ఎన్. మహేశ్వరమ్మ, దర్గా ముంతాజ్ బేగం, ఎస్. అబ్దుల్ కలీం, హసీనా బేగం పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి వృషభరాజముల బల ప్రదర్శన

**గూడూరు,ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలో వెలసిన శ్రీ తిమ్మగురుడు స్వామి జాతర సందర్భంగా రాష్ట్ర స్థాయి వృషభరాజముల బల ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వహుకులు తెలిపారు. ఈ మేరకు పోటీలకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం మాజీ కేంద్ర మంత్రి డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ పోటీలల్లో పాల్గొనే వృషరాజముల బలప్రదర్శన పోటీలల్లో గెలుపొందిన వాటికి భారీగా నగదు ప్రొత్సాహకాలను అందిస్తున్నామని కర్నూలు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్ తెలియజేశారు. సీనియర్ విభాగంలో నిర్వహించే వృషభరాజముల పోటీలల్లో గెలుపొందిన వాటికి మొదటి బహుమతిగా 55వేల రూపాయలను అందజేస్తున్నామన్నారు. అదే విధంగా రెండవ బహుమతిగా 40 వేల రూపాయలు,మూడవ బహుమతిగా 30వేల రూపాయలు,నాల్గవ బహుమతిగా 20వేల రూపాయలను,ఐదవ బహుమతిగా 10వేల రూపాయలను,ఆరవ బహుమతిగా 5వేల రూపాయలను అందిస్తున్నామన్నారు. ఈ పోటీల ప్రారంభానికి డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిచే ప్రారంభిస్తున్నామన్నారు. ఈ పోటీలల్లో పాల్గొనదలచిన వృషరాజముల పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. ఈ పోటీల కార్యక్రమాలకు కోట్లను ఆహ్వానం పలికినవారిలో గూడూరు టీడీపీ నాయకులు మాజీ కెడిసీసీ డైరెక్టర్ రాజారెడ్డి,మాజీ నీటి సంఘం అధ్యక్షులు చెట్టుకింది మద్దిలేటి,మాజీ వాల్మీకీ సంఘం ఉపాధ్యక్షులు మధు,చెట్టుకింది నారాయణ,రేవుల గోవిందు,వి.బి కిశోర్ వర్మ,బొర్రా లింగన్నలు ఉన్నారు.



## నేటి చర్చలతో సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలి

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధి కల్వటాల గ్రామంలో నిర్మించిన రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల నష్టపోయిన రైతుల కోసం రైతు సంఘం ఇచ్చిన ఆందోళన పిలుపు ప్రజల గళంగా మారిందని ఈనేపథ్యంలో పోలీస్‌వారు చొరవతో జరిగిన చర్చల తరువాత నేటి మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు, ఫ్యాక్టరీ యాజమాన్యం వద్ద కీలక సమావేశం జరుగుతుందని సమావేశం సాధారణ చర్చ కాదు, రైతుల భవిష్యత్తు నిర్ణయించే సమయం సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సంబంధ నష్టపరిహారం, కాలుష్యం వల్ల నష్టం, జీవనాధార సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉంది. నేటి చర్చల్లో ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతులకు తగిన న్యాయం చేయాలని ఆందోళనను వాయిదా వేయడం జరిగిందని సీపీఐ వారు తెలిపారు.

## స్టేట్ రైతువిభాగపు జాయింట్ సెక్రెటరీగా పోరెడ్డి మనోహర్‌రెడ్డి

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** కొలిమిగుండ్లలో వున్న పోరెడ్డి మనోహర్‌రెడ్డిని వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహాయంతో కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన పోరెడ్డి మనోహర్‌రెడ్డిని స్టేట్ రైతు విభాగపు జాయింట్ సెక్రెటరిగా ఎంపిక చేసిన సందర్భంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి పూలమాలలు వేసి ధన్యవాదాలు తెలిపారు. మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నాపై నమ్మకంతో ఈపదవిని కట్టబెట్టినందుకు పార్టీకి అనుగుణంగా కాటసాని రామిరెడ్డి కనుసన్నల్లో నడుచుకుంటూ పార్టీకి సేవచేసే భాగ్యం కల్పించారని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. బి కృష్ణారెడ్డి, పి రఘునాథ్‌రెడ్డి, మద్దిలేటి రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.



## వైఎస్సార్‌సీపీ నుండి టీడీపీలో చేరిక

**బేతంచెర్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** మండల పరిధి లోని ఎంబాయి గ్రామానికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం టీడీపీలో చేరినట్లు టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య తెలిపారు. గ్రామానికి చెందిన దాదాపు 30 వైఎస్సార్‌సీపీ కుటుంబాలు టీడీపీలో చేరడంతో వారికి కండువా కప్పి పార్టీలోకి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభి వృద్ధి సంక్షేమ పథకాల అమలుతీరుకు ఆకర్షితులై పులువురు వైఎసా ్సర్‌సీపీ నుండి టీడీపీలో చేరుతున్నారని ఆమె అన్నారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. టీడీపీ పట్టణ కన్వీనర్ బుగ్గన ప్రసన్న లక్ష్మి, గ్రామ నాయకులు విజయప్ప, ఈశ్వరప్ప, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంపై పొదుపు మహిళలకు అవగాహన

**పాములపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** పాములపాడు మండల మహిళా సమాఖ్య సెర్పు వ వ్యవసాయశాఖ ప్రకృతి వ్యవసాయ విభాగం కనర్వేజెన్సి సమావేశంలో మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్‌రెడ్డి పొదుపు మహిళలకు ప్రకృతి వ్యవసాయంపై సూచనలు చేశారు. మహిళలు పెరిటిలో కూడ ప్రకృతి వ్యవసాయం చేయవచ్చని పండించిన వాటిని మార్కెట్‌చేసుకునే విధానం తదితర అంశాలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏపీఎం ఉమా మహేశ్వరీ, సీసీలు కృష్ణారెడ్డి, వెంకటరమణ, గాంధీ, నాగన్నలు పాల్గొన్నారు.

## అరుతడి పంటలు మాత్రమే సాగుచేయాలి

**కొత్తపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ఈసంవత ్సరం ఎల్‌ఈవో ప్రభావం ఎక్కువగా ఉంటుంది కాబట్టి అరుతడి పంటలు మాత్రమే సాగుచేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి అమిరున్నీసా బేగం, ఏపీఎం పుల్లయ్యలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తపల్లి వెలుగు కారా ్యలయం నందు రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈసంవత ్సరం ఎల్‌నీవో ప్రభావం ఉంటుందని ఎల్‌ఈవో ప్రభావం దృష్టిలో ఉంచుకొని అరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని రైతులకు సూచించారు. రసాయన వ్యవసాయం తగ్గించి ప్రకృతి వ్యవసాయం చేయాలని ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల అధిక ఆదాయం వస్తుందని వారు తెలిపారు. అలాగే జీవాంమృతం ఉద్యానశాఖ పంటలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సరస్వతి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమం చేస్తాం..

**వెల్దుర్తి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమం చేస్తామని ఏపీఅంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, ఏఐటియుసి సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు అన్నారు. విజయవాడ సిఐటియు కార్యాలయంలో శుక్రవారం మూడు సంఘాలు కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ తక్షణమే గౌరవ వేతనాలు పెంచాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మే నెల అంత టేక్ హోమ్ రేషన్‌తో అంగన్వాడి చిన్నారులకు వేసవి సెలవులు ఇవ్వాలని, హెల్పర్లకు వర్కర్ల ప్రమోషన్లకు సంబంధించిన జీవోను సవరించాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్ పరిష్కరించకపోతే ఈ నెల 23వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా మూడు సంఘాల ఆధ్వర్యంలో, మధ్యాహ్నం నుండి సాయంత్రం దాకా నిరసన ప్రదర్శనలు చేస్తామని, తర్వాత నిరవధిక సమ్మెలోకి వెళ్తామని తక్షణమే ముఖ్యమంత్రి వర్యులతో మాట్లాడి,వేతనాలు పెంచాలని ఈ ప్రధానమైన డిమాండ్స్‌ని తక్షణమే పరిష్కరించా అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి, ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఐసిడిఎస్ జెడి ప్రవీణలకు వినతి పత్రాలు యిచ్చి అనేక అంశాలు చర్చించడం జరిగింది. వేసవి సెలవులకు సంబంధించి, త్వరలో ఏ సంగతి చెప్తామని, వేతనాలు పెంపు విషయం సీఎం గారితో మాట్లాడతానని, పని భరానికి సంబంధించి ప్రిన్సిపల్ సెక్రెటరీ గారితో మాట్లాడతానని, హెల్పర్స్ ప్రమోషన్లలో సడలింపు గురించి ప్రిన్సిపల్ సెక్రెటరీ గారితో మాట్లాడతానని మంత్రిగారు తెలియజేశారు.ప్రిన్సిపల్ సెక్రెటరీ మేడం గారు మీ సమస్యలన్నీ పరిష్కారం కోసం, మంత్రిగారితో కమిషనర్ గారితో ముఖ్యమంత్రివర్యులతో, మాట్లాడి పరిష్కరిస్తామని తెలియజేశారు మంత్రివర్యులను ప్రిన్సిపల్ సెక్రెటరీ గారిని కలిసిన వారిలో. జె . లలిత, ఎం .శారమ్మా ఏఐటీయూసీ అనుబంధం అంగన్వాడి అసోసియేషన్ నుండి, ఎన్ సి హెచ్. సుప్రజ, కె .రమాదేవి, టి . గజలక్ష్మి, కె . లక్ష్మి, సిహెచ్. నాంచారమ్మ సిఐటియు అనుబంధం అంగన్వాడి సంఘం నుండి,పి .పద్మ, కె .పద్మ లు ఐఎఫ్టియు అనుబంధం అంగన్వాడి సంఘం నుండి పాల్గొన్నారు.



## అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు పరచి మాకు న్యాయం చేయండి..!

**ఎమ్మిగనూరు క్రైం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు పరచి మాకు న్యాయం చేయాలని బాధితులు శుక్రవారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు ఆందోళన చేపట్టారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం నందవరం మండలంలోని సర్వే నంబర్ 3823 లో నందవరం గ్రామానికి చెందిన మల్లికార్జున గౌడ్ తండ్రి శివన్న గౌడ్ కు 0.30 సెంట్లు ఆన్ లైన్ లో నమోదైంది . ఇది మా పెద్దలు సంపాదించిన ఆస్తి, నాకు వంశపార్యంపరంగా వచ్చింది, ఈ యొక్క సర్వే నెంబర్ లో కొంత భూమిని విక్రయించగా మిగిలిన 0.30 సెంట్లు మిగిలింది. ఆ స్థలాన్ని ఎమ్మిగనూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో మేము ఊరిలో లేని విషయాన్ని తెలుసుకుని కురువ కులస్థులైన 12 మందికి ఏలాంటి ఆధారాలు లేకుండా మరియు జత పరచకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు.ఈ విషయం పై విషయముపై కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో పిజి ఆర్ఎస్ నందు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై అధికారులు ఏటువంటి స్పందన మరియు నాకు న్యాయము చేయడము లేదని బాధితులు ఆరోపించారు. కావున అధికారులు స్పందించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ధరఖాస్తు లను రద్దు చేసి నాకు న్యాయాలరని కోరారు. ఈ విషయం పై సబ్ రిజిస్ట్రార్ ను వివరణ కోరగా ఇరువురిని పిలిచి రిజిస్ట్రేషన్ ధరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించి అధికారులను తప్పుదోవ పట్టించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు అయితే వెంటనే ధరఖాస్తులు రద్దు పరిచి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## 12న వ్యాసరచన పోటీలు

**హొళగుంద, ఏప్రిల్ 10, ప్రభాతవార్త;** హొళగుంద మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు హొళగుంద మండల ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీల్లో పాల్గొనవచ్చున్నారు. డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి జీవిత చరిత్ర, అణగారిన వర్గాల వారి కోసం, ఎటువంటి కృషి చేశారు, దాని యొక్క ఫలితాలు వివరించడం, రాజ్యాంగం మన హక్కులను ఎలా కాపాడుతంది, అంబేడ్కర్ గారి పాత్రను వివరించడంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మరిన్ని వివరాలకు ఎమ్మార్పీఎస్ కెంచప్ప, మండల కోశాధికారి, ఐ టీడీపీ మండల అధ్యక్షుడు నాగేంద్ర, టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లయ్యలను సంప్రదించాలన్నారు.

## జనగణన పగడ్బందీగా నిర్వహించాలి

**గోనెగండ్ల,ఏప్రిల్,10,ప్రభాతవార్త:** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జనగణనను ఉద్యోగులు పగడ్బందీగా నిర్వహించాలని తహశీల్థార్ రాజేశ్వరి,ఎంపీడీవో మణిమంజరి,ఎంఈవో రామాంజినేయులు కోరారు.శుక్రవారం ఎంపీడీవో సమావేశ భవన ం నందు ఎన్యూమనేటర్లు, సూపర్ వైజర్లకు శిక్షాణ తరగతులు నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ ఈనెల 9వ తేది నుంచి మండల స్థాయిలో జనగణన కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు.ఎటువంటి లోపాలు లేకుండా సమాచారాన్ని సేకరించాలని ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని కోరారు. మన గణన మన భవిష్యత్ అనే నినాథంతో జరుగుతుందన్నారు. గృహానిర్మాణం, తాగునీరు, మరుగుదొడ్డి, విద్యుత్ ఇంటర్‌నెట్ వంటి 34కీలక అంశాలపై సమగ్ర సమాచారం సేకరించాలని కోరారు. ఎన్యూమనేటర్ల, సూపర్‌వైజర్లకు ఫిల్డ్ ట్రైనర్ ్స నరసింహులు,రవి,శిక్షణ ఇచ్చారు. పలు గ్రామాల పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ బ్రహ్మణులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

– ఏపీ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర మాజీ అధ్యక్షులు



**కర్నూలు విద్య, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ బ్రహ్మణులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు రాష్ట్ర కార్యదర్శి సుధీర్‌లు హెచ్చరించారు. శుక్రవారం నంద్యాల ప్రథమనందీశ్వర దేవస్థానం అవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ బ్రహ్మణ కులాన్ని రెచ్చగొడుతూ అర్చకత్వంపై చేసిన వ్యాఖ్యాలు తీవ్ర దుమారం రేపుతున్నాయని విమర్శించారు. మాల మాదిగలు తమకు అప్పులేనని నేటికి సమాజంలో అందరం కలిసి కట్టుగా జీవిస్తున్నామని కానీ మందకృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యాలు మాత్రం బ్రహ్మణులను రెచ్చగొట్టేవిధంగా ఉన్నాయని తెలిపారు. ఈవిషయంపై బ్రహ్మణులందరు ఐక్యతగా నిలిచి న్యాయపోరాటం చేస్తామన్నారు. మందకృష్ణమాదిగ చేసి వ్యాఖ్యాలను ఉపసంహరించుకొని బ్రహ్మణులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నంద్యాల జిల్లా పరిధిలోని ఏడు నియోజకవర్గాల ప్రతినిధులతో పాటు ఆర్యవైశ్య, వాల్మీకి, బలిజ, నాయి బ్రహ్మణ వడ్డెర తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో నందికోట్కూరు బ్రహ్మణ సంఘం అధ్యక్షుడు సురేష్, బాలమురళీ కృష్ణ శర్మ, కమిటీ సభ్యులు, ఉపాధ్యక్షులు మామిళ్లపల్లి ప్రభాకర్‌శర్మ, ప్రథమనంది దేవస్థాన ప్రధాన అర్చకులు ప్రవీణ్ శర్మ, శివశర్మ, ఈర్నపాడు నుండి అర్చకులు కరణం విజయ్‌కుమార్, డోన్ నుండి బ్రహ్మణ మహిళా అధ్యక్షురాలు శాంతి, ఆళ్లగడ్డ నుండి మీడియా కన్వీనర్ అంక్షితల శ్రీనివాసులు, మల్లాది ఆదినారాయణ, ప్రశాంతి, శైలజ, రఘురామ శర్మ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి అధికార ప్రతినిధి ఆరే శ్యామలను కలిసిన చెక్క శీను



**తుగ్గలి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** వైయస్సార్సీపి అధికార ప్రతినిధి ప్రముఖ యాంకర్ ఆరే శ్యామలను తుగ్గలి మండలం చిన్న జొన్నగిరి గ్రామానికి చెందిన వైసిపి ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షుడు చెక్క శీను శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు మొక్కను అందజేసి శాలువతో సత్కారించారు. ప్రస్తుతం మండలంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులపై ఆమె మాట్లాడడం జరిగిందన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలతో కలిసి చేరుగ్గా పని చేయాల కోరడం జరిగిందన్నారు. సామాజిక భాధ్యతగా మొక్కను అందజేసిన చెక్క శీను ను ఆమె ప్రత్యేకంగా అభినంధించారు. ఈ కార్యక్రమంలో మధు, దేవా, నాగరాజు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు



**పత్తికొండ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** స్తానిక సబ్‌రిజిష్టర్ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సును సబ్ రిజిష్టర్ అధికారి ఎం.వి.మురళీ సందర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన దరఖాస్తు ప్రక్రియ ఎలా అడగాలి, దరఖాస్తు ఎవరికి ఇవ్వాలి, సంభంధిత ప్రభుత్వ కార్యాలయంలోని పౌర సమాచార అధికారికి దరఖాస్తు చేయాలి, విధానం తెల్లకాగితంపై రాసి కాని టైపు చేసి కాని ఇవ్వవచ్చని సూచించారు. సాధారణ వ్యక్తులకు రూ.10లు రుసుము ఉంటుందని, కోర్టు ఫీజు స్టాంపు లేదా నగదు రూపంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఎటువంటి ఫీజు ఉండదని, సమాచారం ఇచ్చే గడువు దరఖాస్తు చేసిన 30 రోజులలోపు సమాచారం అందజేయాలి, అప్పీలు చేసుకొనే విధానం సమాచారం అందక పోతే లేదా తప్పుడు సమాచారం ఇస్తే ఏం చేయాలి, మొదటి అప్పీలుకు 30 రోజుల గడువు ముగిసిన తరువాత లేదా అధికారి ఇచ్చిన సమాచారం సంతృప్తికరంగా లేక పోతే అదే కార్యాలయంలోని మొదటి అప్పిలేటు సమాచార హక్కు చట్టం -2005పై ప్రజలకు కల్పించే సదస్సులో చర్చించాల్సిన ముఖ్యమైన అంశాలను ఆయన వివరించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న పనులు, నిర్ణయాలు, ఖర్చులకు సంభంధించిన వివరాలను తెలుసుకునే అధికారం ప్రతి పౌరుడుకి ఈ చట్టం కల్పిస్తుందని, ప్రభుత్వంలో పారదర్శకతను పెంచడం అవినీతిని అరకట్టడం, ప్రజలను భాగస్వాములను చేయడం ఏ సమాచారాన్ని అయిన అడగవచ్చునని ఆయన తెలిపారు. అనంతరం డిజిటల్ సేవలు, ప్రజల సౌకర్యాల కోసం సులభంగా వేగంగా పారదర్వకంగా ఈ సేవలు అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, స్తానికులు పాల్గొన్నారు.

## 16వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు



**నందికొట్కూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ప్రభుత్వాలు శ్రీశైలం నీటి ముంపు భాధితులకు 98జీఓ ప్రకారం ఉద్యోగవకాశాలు కల్పించాలని కోరుతు నీటి ముంపు భాధితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 16వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహంవద్ద చేపట్టిన రిలే దీక్షలో జయన్న మాట్లాడుతు ఎన్నికలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటి సి.ఎం.పవన్ కళ్యాణ్, పాదయాత్రలో నారా లోకేష్ నీటి ముంపు నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం 98 జీవో ప్రకారం వెంటనే ఉద్యోగాలు ఇచ్చి యన్.టి.ఆర్. ఆశయం నెరవేర్చాలన్నారు. లేని పక్షంలో ఆయన ఆత్మక్షోభిస్తుందని వారు తెలిపారు. ఇప్పటికే ప్రకటించిన జాబ్ క్యాలెండర్ మరియు 20 లక్షల ఉద్యోగా కల్పనలో శ్రీశైలం ముంపు భాధితుల జాబితాలేకపోవడం ధారుణమని ఇది నాయకులకు మంచిది కాదన్నారు. గత 16 రోజులుగా రిలేదీక్షలు చేస్తున్న పాలకులు కాని అధికారులు కాని కన్నెత్తి చూడక పోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటరెడ్డి, జమ్మన్న, మురళీ, రాజారావు, నాగేంద్రుడు, శైలజ, రవి, తిరుపతయ్య, స్వామన్న పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం



**పత్తికొండ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** పట్టణంలోని హోమియోపతి ఆస్పత్రిలో వ్యవస్థాక డా3క్టర్. క్రిస్టియన్ సామేల్ హానిమాన్ జయంతిని పరుస్కారించుకొని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 10న ప్రపంచ హోమియోపతి దినోత్సవం నిర్వహిస్తారు. అందులో బాగంగా స్తానిక ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్. గౌస్ బేగం మాట్లా దుతు ప్రపంచ వ్యాప్తంగా సురక్షతమైన సంపూర్ణ ఆరోగ్యం సంరక్షణతో హోమియోపతి యొక్క ప్రయోజనాలను, సూత్రాలు దాని పాత్ర గురించి అవగాహన కల్పించారు. వ్యవస్థాపకుని వారసత్వం 18వ శతాబ్దాలు చివరిలో ఈ ప్రయత్నాయ వైద్య విధానాలు అభివృద్ది చేసిన డా.క్రిస్టియన్ సామెల్ హానిమాన్ జర్మనీలో 10న 1755లో జన్మించిన మనం గౌరవంగా ఈ దినోత్సవం జరుపుకుంటున్నామని ఆమె తెలిపారు. వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి - సి.ఐ.



**తుగ్గలి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణను అలవర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోభహింఒచాలని పత్తికొండ రూరల్ సి.ఐ.పులిశేఖర్ అన్నారు. మండల కేంద్రమైన తుగ్గలిలోని సాధన విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ దండు బాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈవో రమా వెంకటేశ్వర్లు, రూరల్ సి.ఐ.పులిశేఖర్, వైద్యాధికారి కిరణ్, శంకర నందగిరి డిగ్రీ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఆర్.కె.నాయుడు, తుగ్గలి ఎస్సై నరేష్, లయోలా ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, హాజరయ్యారు. వారు మాట్లాడుతు విద్యార్థులకు గుడ టచ్..బ్యాడ్ టచ్ అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. అపరిచుతుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైన ఇబ్బంది కలిగితే వెంటనే తల్లిదంద్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలిపాలన్నారు. అతిథులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదంద్రులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారించాలని అధికారులకు సూచన



**నందికొట్కూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మీ పరిదిలో ఉన్నవాటని వెంటనే పరిష్కారించేందుకు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో గ్రీవెన్స్-డే నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తరలి విచ్చి అందజేసిన దరఖాస్తులను ఎమ్మెల్యే స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

**కార్యకర్తలే పార్టీకి మార్గదర్శకులు... ఎమ్మెల్యే :** పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కార్యకర్తలే మార్గదర్శకులుగా నిలిచారని అలాంటి కార్యకర్తలను పార్టీ అధిష్టానం గుర్తించి తగిన సముచిత స్థానం కల్పిస్తుందని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం అల్లూరు గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ మాంద్ర సురేంద్రనాథ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు పార్టీ అధిష్టానం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మై టిడిపి యాప్‌లో పార్టీ నిర్దేశించిన అంశాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని, నియోజకవర్గం వ్యాప్తంగా కార్యకలాపాలను అప్‌లోడ్ చేయాలనిఆయన తెలిపారు. స్తానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎట్టికేలకు ముగిసిన పులికనుమ చేపల వేలం పాట..

**కోసిగి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** గత మూడు సార్లుగా వాయిదా పడుతూ వచ్చిన పులికనుమ చెరువు చేపల వేలంపాట ఎట్టి కేలకు ముగిసింది.. శుక్రవారం స్థానిక మండల కార్యాలయ సమావేశ భవనంలో మత్స్య శాఖ అధికారి నాగరాజు నేతృత్వంలో జరిగిన ఈవేలం పాటలో ఎస్ఐ రమేష్‌రెడ్డి, ఆర్ఐ శ్రీరాములు హాజరయ్యారు.. ఈ వేలం పాటకు సంబందించి ఎస్ఐ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగ కుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసారు.. కాగా ఇందుకు సంబందించి ఈ వేలం పాటలో ప్రభుత్వం మద్దతు వేలం రూ.82,367లు ప్రతిపాదిత మొత్తంగా నిర్ణయించారు.. ఇందులో చేపలను పెంచి పట్టు కునేందుకు కేవలం మూడు నెలల కాల పరిమితిని ఇవ్వడం జరిగింది.. దీంతో మూడు సార్లు వేసిన వేలం పాటలో ఎవ్వరు ముందుకు రాక పోవడంతో దానిని వాయిదా వేసారు.. చివరికి శుక్రవారం ఈ వేలం పాటను మరోసారి వేయడంతో ఈ వేలం పాటలో వీరేష్ అనే వ్యక్తి 87 వేలకు వేలం పాటను పాడగా, అందుకు రూ.90 వేలకు అధిక మొత్తం పాడి ఈ వేలం పాటను వీరేంద్ర అనే వ్యక్తి దక్కించుకున్నట్లు మత్స్యశాఖ అధికారి నాగరాజు తెలిపారు.. టీడీపీ మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, ముత్తారెడ్డి, సాతనూరు కోసిగయ్య మొండి కోసిగయ్య, వక్రాణి వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల రైతులు, పాల్గొన్నారు..

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

– ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి



**వెలుగోడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వేల్పనూరు నందు నిర్వహించిన ప్రజా ధర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి వచ్చిన వినత పత్రాలను స్వీకరించారు. వాటిని పరిశీలించి అక్కడికక్కడే అధికారులతో పోన్లో మాట్లాడి పరిష్కారించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ ఆసుపత్రిని ఆదోనిలోనే కొనసాగించాలి



**ఆదోనిలీగల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త;** ఈఎస్ఐ ఆసుపత్రిని ఆదోని పట్టణంలోనే కొనసాగించాలని సీఐటీయూ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, పి.ఎస్.గోపాల్, నాయకులు లక్ష్మన్న, అజీంఖాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం కార్పొరేషన్ అధికారులకు, ఎమ్మెల్సీ బీటీ నాయుడికి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ ఆదోని పట్టణంలో ఈఎస్ఐ ఆసుపత్రి దాదాపుగా 50 సంవత్సరాలుగా కొనసాగుతుందని, గతంలో ఇక్కడ ఈఎస్ఐ ఆసుపత్రిని రాయలసీమ జిల్లాలోని వారందరూ వచ్చి చూపించుకునే విధంగా ఉండేదన్నారు. ఆదోని పట్టణంలో స్పిన్నింగ్ మిల్లులు మూతపడడం వల్ల తక్కువ కార్మికులు ఉన్నారని, ఈఎస్ఐ ఆసుపత్రిని పది పడకల ఆసుపత్రిగా కొనసాగిస్తున్నారని, ఈఎస్ఐ ఆసుపత్రిని మార్పు చేయకుండా ఇక్కడే కొనసాగించాలన్నారు. ఆదోని పట్టణంలో ప్రైవేట్ కాలేజీల్లో, స్కూళ్లలో, ప్రభుత్వరంగ సంస్థలైన మున్సిపాలిటీ వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఈఎస్ఐ ఉందన్నారు. ఈఎస్ఐను వేరే ప్రాంతానికి తరలిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

## వైఎస్సార్సీపీ పబ్లిసిటీ వింగ్ జాయింట్ సెక్రటరీగా ప్రేమనాథ్‌రెడ్డి



**దేవనకొండ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త;** మండలంలోని తువ్వదొడ్డి గ్రామానికి చెందిన ఎల్.ప్రేమనాథ్‌రెడ్డి వైఎస్సార్సీపీ స్టేట్ పబ్లిసిటీ వింగ్ జాయింట్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడతానన్నారు.

## మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నిర్మించాలి

– జేసీకి విన్నవించిన సీపీఎం నాయకులు



**ఆదోనిలీగల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త;** ఆదోని పట్టణ జనాభాకు అనుగుణంగా మంచినీటి సమస్య పరిష్కారం కోసం అదనంగా మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణం చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించాలని సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, నాయకులు వీరేష్, వెంకటేష్, నాగరాజు, శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆదోని మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి, జేసీ నూరుల్ ఖమర్‌ను కలిసి సమస్యలను వారు విన్నవించారు. వారు మాట్లాడుతూ కూలడానికి సిద్ధంగా ఉన్న ప్రమాదకర పాత ఫై ఓవర్ బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రభుత్వమే ఉచిత సిటీ స్కాఇంగ్, ఎమ్మార్ఐ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. స్త్రీల చిన్నపిల్లల ఆసుపత్రిలో తగినంత వైద్యులు, వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆదోని పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం రోడ్ల వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు.

## 12న ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశ పరీక్ష



**మద్దికెర, ఏప్రిల్ 10, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలోని ఆదర్శ పాఠశాలలో ఈనెల 12వ తేదీన ఆరో తరగతి ప్రవేశం కోసం పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ నాగరాజు శుక్రవారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా ఉదయం 9గంటలకు హాజరవ్వా లన్నారు. పరీక్ష ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, ఆధార్‌కార్డు, పెన్ను, ప్యాడ్ హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకొచ్చిన విద్యార్థులకు మాత్రమే ప్రవేశ పరీక్షకు అనుమతించడం జరుగుతుందన్నారు.

## హస్తకళ నైపుణ్యంలో బుర్రకుంట వన్నూరప్ప దిట్ట



**దేవనకొండ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త;** మండలంలోని కరివేముల గ్రామానికి చెందిన బుర్రకుంట వన్నూరప్ప హస్తకళ నైపుణ్యంలో రాణిస్తున్నాడు. అద్భుతమైన హస్తకళలో అందరినీ అబ్బుర పరుస్తున్నాడు. శుక్రవారం దేవనకొండలోని టీడీపీ కార్యాలయంలో మాజీ మండల ఉపాధ్యక్షులు కే.శే. కుమారస్వామిగౌడ్ చిత్రపటాన్ని వేసి టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్‌కు అందించారు. టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్ గౌడ్ బుర్రకుంట వన్నూరప్పను అభినందించారు. ఆయన ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లికార్జునగౌడ్, నేలతలమరి సర్పంచ్ నాగరాజుగౌడ్, సురేంద్రగౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, కరివేముల వన్నూర్, సూరన్న పాల్గొన్నారు.

## మున్సిపల్ ప్రత్యేకాధికారిని కలిసిన ఎమ్మెల్సీ బీటీ నాయుడు



**ఆదోనిటౌన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త;** ఆదోని పురపాలక సంఘం (మున్సిపాలిటీ) ప్రత్యేకాధికారిగా శుక్రవారం కర్నూలు జాయింట్ కలెక్టర్ నూరుల్‌ఖమర్ బాధ్యతలు చేపట్టారు. ఎమ్మెల్సీ, ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ బీటీ నాయుడు మున్సిపల్ ప్రత్యేకాధికారిని కలిసి శాలువా వేసి, పూలబొకే అందజేసి సన్మానించారు. ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ పాలకమండలి పదవీ కాలం ముగియడంతో ప్రత్యేకాధికారిగా జాయింట్ కలెక్టర్ రావడం ఆదోని మున్సిపల్ ఎక్స్ అఫీషియో మెంబర్‌గా జేసీని కలవడం జరిగిందన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా పట్టణంలో మొదటగా ప్రజలకు తాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు, అభివృద్ధి పనులు తదితర అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. బీటీ టీం సభ్యులు సక్రప్ప, నాగరాజ్‌స్వామి, ఆనంద్, వీరేష్, హుసేన్‌బాషా, కుమార్, గోపి పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**ఆదోనిలీగల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త;** నేటి కాలంలో చట్టాలపై ప్రజలు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఆదోని సెకండ్ అడిషనల్ సివిల్ కోర్టు జడ్జి ఏవీఎస్ శ్రీవల్లి అన్నారు. శుక్రవారం మండలంలోని కపటి గ్రామంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జడ్జి ఏవీఎస్ శ్రీవల్లి మాట్లాడుతూ నేటి కాలంలో జరుగుతున్న అనేక సైబర్ నేరాలు, గ్రామాల్లో సమస్యలు వాటిపై ఇబ్బందులు కలగకుండా చట్టాలపై అవగాహన కలిగి ఉంటే సమస్యలను త్వరగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. న్యాయవాదులు బాలకృష్ణ, లోకేష్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రలో ఈబీజీ గోవింద్‌గౌడ్ సేవాస్ఫూర్తి

– 4 వేల మందికి అన్నదానం..



**హొళగుంద, ఏప్రిల్ 10, ప్రభాతవార్త;** ఇటీవల హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 4 వేల మందికి పైగా భక్తులకు రెండు పూటల అన్నఆనం ఏర్పాటు చేసి వారి సేవాభావాన్ని మరోసారి చాటుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామస్తులు ఈబీజీ గోవింద్‌గౌడ్, టీడీపీ యువ నాయకుడు ఈబీజీ రాజేంద్రగౌడ్, అలాగే భునేష్‌గౌడ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని కోరుతూ గోవింద్‌గౌడ్ సేవా స్ఫూర్తిని కొనియాడారు. అలాగే దేవుడు వారి కుటుంబాన్ని ఎల్లప్పుడూ సుఖ శాంతులతో కాపాడాలని ఆకాంక్షించారు. ఈబీజీ గోవింద్‌గౌడ్, ఈబీజీ రాజేంద్రగౌడ్ ఎప్పటికప్పుడు ప్రతి సేవా కార్యక్రమంలో ముందుండి ప్రజలకు తోడ్పడతారని గ్రామస్తులు ప్రశంసించారు. సేవే లక్ష్యం.. ప్రజల సంతోషమే ధ్యేయంగా వారు ముందుకెళ్తున్నారన్నారు.

## 12న ఏపి మోడల్‌స్కూల్లో 6వతరతగతి ప్రవేశపరీక్ష



**పగిడ్యాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** పగిడ్యాల ఏపి మోడల్‌స్కూల్‌లో 6వతరగతిలో చేరేందుకు ఈ నెల 12వతేదీన ప్రవేశపరీక్ష నిర్వహించడం జరుగుతుందనీ ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 12వతేదీన ఉదయం 10గంటలకు నుండి 12గంటల వరకు పరీక్షనిర్వహించడం జరుగుందనీ కావున విద్యార్థులు 9గంటలకు హాల్‌టికెట్‌తీసుకుని తప్పనిసరిగా పరీక్షకేంద్రానికి చేరుకొని రిపోర్టుచేయాలన్నారు. విద్యార్థులు 87మంది దరఖాస్తులు చేసుకోవడం జరిగిందనీ ప్రిన్సిపాల్ మల్లికార్జున తెలిపారు.

## 14న లక్ష్మాపురంలో ఉమ్మడి జిల్లా స్థాయి కబ్బడీ పోటీలు

**పగిడ్యాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురంలో ఈ నెల 13వతేదీన ఉమ్మడి కబ్బడీ పోటీలను నిర్వహించడం జరుగుతుందనీ సన్‌రైజ్ యూత్ సిఎస్ఐ సంఘ పెద్దలు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13వతేది ఉదయం 8.30 గంటలకు కబ్బడీ పోటీలను ప్రారంభించడం జరుగుతుందనీ, కావున ఆశక్తి గల కబ్బడీ జట్లు ప్రవేశరుసుము రూ. 500లు తెల్లించి తమ జట్లపేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మొదటి బహుమతి రూ. 20వేలు, రెండవ బహుమతి రూ 15వేలు, మూడవ బహుమతి రూ. 10వేలు, నాల్గవ బహుమతి రూ. 5వేలు అందజేయడం జరుగుతుందన్నారు. 14వతేదీ ఉదయం 9గంటలకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందనీ, సాయంత్రం 5గంటలకు డాక్టర్ అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీ నిర్వహించిన అనంతరం గెలుపొందిన కబ్బడీ జట్లకు నగదు బహుమతులను దాతల చేతులమీదుగా అందజేయం జరుగుతుందనీ తెలిపారు. ఆశక్తిల కబ్బడీ జట్లు 6305656439, 9963887754, 63020547110, 8897409585 సెల్‌నంబర్లను సంప్రదించాలనీ నిర్వహకులు కోరారు.

## మోడల్ స్కూల్‌లో ఆరో తరగతిలో ప్రవేశానికి పరీక్ష



**మంత్రాలయం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త;** మండలంలోని రచ్చుమర్రి మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి ప్రవేశానికి పరీక్ష నిర్వహిస్తున్నట్లు రచ్చుమర్రి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి.అశోక్‌నాయక్ శుక్రవారం తెలిపారు. ఈనెల 12వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఆదివారం ఉదయం 9 గంటలకు పాఠశాలకు చేరుకోవాలని, విద్యార్థులు వచ్చేటప్పుడు పరీక్షకు అవసరమైన పెన్నులు, ప్యాడ్, హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలన్నారు.

## కళ్యాణ మంటపం నిర్మాణానికి కృష్ణారెడ్డి విరాళం



**మంత్రాలయం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త;** నూతన కళ్యాణ మంటపం నిర్మాణానికి మండల ఎరువుల డీలర్ల సంఘం అధ్యక్షులు పి.ఎల్.జి.కృష్ణారెడ్డి శుక్రవారం రూ.లక్ష విరాళం అందజేశారు. మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సీతారామిరెడ్డి జన్మదినం సందర్భంగా రూ.1,11,115 చెక్కును సీతారామిరెడ్డి చేతులమీదుగా అందజేశారు. కల్లుదేవకుంట సొసైటీ మాజీ చైర్మన్ రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాంకో పరిశ్రమ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది

**కర్నూలు విద్య, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల గ్రామం వద్ద నిరి ్మంచిన రాంకో సిమెంట్ యాజమాన్యం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట ్లాడుతూ 2022లో రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఫ్యాక్టరీ నిర్మాణం చేసి ఉత్పత్తిని ప్రారంభించాం. కంపెనీలో ఉద్యోగాలకు మొదటి ప్రాధాన ్యతగా కొలిమిగుండ్ల మండలంలో అర్హులైన వారికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో మార్కెట్‌కంటే అధిక రేటుకు రైతులకు చెల్లించి భూములను కొన్నామన్నారు. 2019 అప్పటి ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సూచనల మేరకు రైతులకు నష్టపరిహారం కింద రెండవసారి కూడ డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. అంతేకాక రూ.8 కోట్లతో శ్రీలక్ష్మీనరసింహాస్వామి దేవాలయాన్ని పునఃనిర్మించామని, రూ.4 కోట్లతో కళ్యాణ మండపాన్ని నిర్మించి ప్రభుత్వ సా ్వధీనం చేసినట్లు తెలిపారు. భూములిచ్చిన గ్రామాల్లో 215 మరుగుదొడ్లు నిర్మించామని, సోలార్ టెక్నిషియన్ కొరకు కోచింగ్ సెంటర్లు కూడ ఏర్పాటు చేయడానికి కంపెనీ నిర్ణయం తీసుకుందని త్వరలో వాటిని ప్రారంభిస్తామని తెలిపారు. ప్రతినెల గ్రామాల్లో మెడికల్ క్యాంపు నిర్వహించి ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని ఈకార్యక్రమాలన్ని సీఎస్ఆర్ నిధులతో ఖర్చుచేశామని ఇంకా రాబోయే రోజుల్లో గ్రామాల్లో ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని రైతులకు, ప్రజలకు ఇన్ని సౌకర్యాలు కల్పించినా సీపీఐ వారు విమర్శించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని ఈసందర్భంగా తెలియజేశారు.

## నేడు కొలిమిగుండ్లకు మంత్రి బీసీ రాక

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి శనివారం సాయంత్రం వస్తున్నట్లు మండల టీడీపీ ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి తెలిపారు. కొలిమిగుండ్లలో రూ.50 లక్షలతో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు, సీసీ రోడ్లు, అబ్దులాపురంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్లు, బందార్లపల్లెలో రూ.20 లక్షల సీసీ రోడ్లు, చింతలాయపల్లెలో రూ.15 లక్షల సీసీ రోడ్లు, ఎర్రగుడిలో రూ.10 లక్షలు, గోర్‌మానిపల్లిలో రూ.20 లక్షలు, ఇటిక్యాల గ్రామంలో రూ.35 లక్షలు, కనకాంద్రి పల్లెలో రూ.20 లక్షలు, కొలిమిగుండ్లలో రూ.56 లక్షలు, రూ.20 లక్షలతో ప్రభుత ్వ వైద్యశాల, నాయి బ్రహ్మణ కాలనీలో రూ.36 లక్షలతో సీసీ రోడ్లు, నందిపాడులో రూ.25 లక్షలు, పెద్దవెంతుర్ల గ్రామంలో రూ.20లక్షలు, పెట్నికోటలో రూ.60లక్షలు, రాఘవరాజుపల్లెలో రూ.20లక్షలు, తిమ్మునాయినిపేటలో రూ.20లక్షలతో నిర్మించిన సీసీరోడ్లన్ని వర్చువల్ పద్దతిలో ప్రారంభిస్తారని తెలిపారు.

## గర్భవతులకు పౌష్టికాహారం కిట్లు పంపిణి



**మహానంది, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీహెచ్ఈవో ఉశేన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మహానంది మండల పరిధిలోని అబ్బీపురం గ్రామంలో గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం కిట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ బలమైన ఆహారం తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యమైన బిడ్డకు జన్మనియ్యవచ్చన్నారు. ప్రతి ప్రసవం ప్రభుత్వాసుపత్రిలోనే జరగాలని కోరారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సావిత్రి పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త గూడెం సుదర్శనం మృతి



**పాములపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** వేంపెంట గ్రామంలో టీడీపీ కార్యకర్త గూడెం సుదర్శనం మృతిచెందారు. ఆయన మృతికి మాజీసర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తపరిచి తక్షణ సహాయంగా రూ.5 వేలు అంద జేశారు. కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు. మాజీ ఉపసర్పంచ్ బి.సత్యరాజు, నీటి సంఘం వైస్ ప్రసిడెంట్ అల్‌ఫ్రెడ్, బూత్ కన్వీనర్, బి వినయ్‌కుమార్, నాయకులు, ప్రసాద్, రత్నాకర్, భాస్కర్, సుబ్బరావు, జీవన్న, అంతోని, సుధాకర్, కిరణ్, రాజ్‌కుమార్, ప్రవీణ్, యేసన్నలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ప్రత్యేకాధికారిని కలిసిన ఎమ్మెల్యే



**ఆదోనిటౌన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త;** ఆదోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ ప్రత్యేకాధికారిగా జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఎమ్మెల్యే పి.వి. పార్థసారథి మున్సిపల్ ప్రత్యేకాధికారి నూరుల్ ఖమర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మున్సిపాలిటీలో పేరుకుపోయిన సమస్యలు, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఇందుకు స్పందించిన మున్సిపల్ ప్రత్యేకాధికారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

## అడ్వకేటు కృష్ణ ప్రసాద్ పై కేసు నమోదు

**డోన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** అడ్వకేట్ కృష్ణ ప్రసాద్ పత్రిక సమావేశంలో డీఎస్పీ సిఐ లపై ఏకవచనంతో మాట్లాడడం చట్ట విరుద్ధంగా మాట్లాడడంతో పోలీసు అధికారులను బెదిరించడం అవమానించడం, వారి విధి నిర్వహణకు ఆటంకం తొలగించలా మాట్లాడినట్లు తెలిసింది. కావున అడ్వకేట్ కృష్ణ ప్రసాద్ పై కేసు నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు ప్రజలను తప్పుదో పట్టించే విధంగా వాక్యాలు చేయడం పోలీసులపై చేసిన హెచ్చరికలు సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్నందున కృష్ణప్రసాద్ పై చట్టపరమైనచర్యలు తీసుకోమని పట్టణ ప్రజలు నుండి ఫిర్యాదు రాగా వారి ఫిర్యాదు మేరకు కృష్ణ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

## గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలి



**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** పిల్లలకు జంక్‌ఫుడ్ మాన్పించాలని ముఖ్యంగా గర్భవతులు తమ ఆహారపు అలవాట్లు మార్చుకొని పౌష్టికాహారం తీసుకోవలని సీడీపీవో తేజేశ్వరీతెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని చింతకొమ్మదిన్నె అంగన్వాడి కేంద్రంలో ఐసీడీఎస్ రూరల్ సూపర్వేజర్ పార్వతి అధ్వర్యంలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గర్భవతులు తాము గర్భవతిగా ఉన్న సమయంలో మంచిపౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పిల్లలు అన్నం తినడం లేదని సెల్‌ఫోన్‌లు చూపిస్తు అన్నం పెట్టడం పిల్లలకు ఎంతో ప్రమాదం అని పిల్లలకు సెల్‌చూపించడం మాన్పించి కథలు చెబుతూ పాటలుపాడుతూ అన్నం తినిపించాలన్నారు. తల్లిదండ్రులు కూడ సెల్, టీవీలకు దూరంగా తమ పిల్లల మంచి భవిష్యత్తుకు పునాది వేయాలని ఆమె తెలిపారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతి, ఎంఎల్‌హెచ్‌పీ సల్మా, అంగన్వాడీ కార్యర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

04 page 10_04 page 10.qxd 10-04-2026 PM 11:17 Page 1



# నేరాల దర్యప్తులో అదునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోడించండి

**: తరచూ నేరాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచండి**




**నంద్యాల, ఏప్రిల్ 10,ప్రభాతవార్తప్రతినిధి :**
నంద్యాల జిల్లాలోని బొమ్మల సత్రము వద్ద గల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా యస్‌పి సునీల్ షేరాన్ జిల్లా పోలీసులు అదికారులతో నేర సమీక్షించ నిర్వహించారు. ఈ సమావేశము నందు పోలీసు స్టేషన్‌ల వారిగా పెండింగు కేసులు వాటిని స్థితిగతులు నమోద్దైన కేసుల్లో నిందితుల అరెస్టు ,కేసుల దర్యప్తు తీరుతెన్నులెఉ వాటి పురోగతిపై సంబందిత పోలీసు అదికారులతో అరా తీసి సమీక్ష నిర్వహించి నేరనియంత్రణకు పెండింగు కేసల దార్యనప్తు నేరస్థులను గుర్తించేందుకు సాంకేతిక పరిజ్ఞానము (సుదర్శన్ గాండీవ) మొదలగు వాటిని ఉపయోగించాలని అదేశించారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే పిర్యాదిదారులతో గౌరవప్రదంగా మాట్లాడి సమస్యలను పరిస్కరించే దిశ కృషిచేయాలన్నారు. కేసుల దర్యాప్తు పరిస్కారం ప్రాపిర్టి నేరాలలో ముద్దాయిల అరెస్టు బందోబస్తు విదులు మొదలగు వాటిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 36మంది పోలీసు అదికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేయడము జరిగింది. పోలీసు స్టేషన్ వారిగా యుఐ తగ్గించుకోవాలన్నారు. నిర్ణిత గడువులోపు పెండింగు కేసుల పరిస్కార దశకు తీసుకురావాలన్నారు. మహిళల భంద్రత సైబర్ క్రైమ్ శాంతి భద్రతల పరిరక్షణ గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులు మర్డర్ ,ప్రాసర్టి చీటింగ్ ,రోడ్డుప్రమదాలు తదితర కేసులపై సమీక్షించి సలమాలు ఇచ్చారు. అవటు పడిన నేరస్తులు కదలికలపై నిఘా ఉంచాలన్నారు. మరియు ప్రాపర్టి నేరాల చేసిన వారిపై అవసరమైతే షీట్స్ ఓపన్ చేయాలని చెప్పారు. బీట్లు పికెట్స్ ఏర్పాటు చేసుకుని అదికారులు తరుచూగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు. దోపిడీలు తదతర నేరాల నియంత్రణకు పటిష్టచర్యలు తీసుకోవాలని అదేశించారు, శాంతి భద్రతల పరిరక్షణలో రాజీలేకుండా మరియు బైతిక దాడుల జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు అవగామన కార్యక్రమాలు నిర్వహిస్తూనే రోడ్డు రవానా సంస్త ట్రాన్స్పోర్ట్ డిపార్టుమెంటు వారి సహకారముతో నియంత్రణ చర్యలు చేట్టాలన్నారు. మహిళల భద్రత కొరకు వారు ఎక్కువగా సంచరించు ప్రదేశాలలో ప్రత్యేకదృష్టి ఉంచి పెట్రోలింగ్ పెంచడముతో పాటు నిఘాకెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నేరాలు జరిగేందుకు అవకాశము ఉనన్న ప్రాంతాలలో సిసకెమెరాలు ఏర్పాటు చేసుకునే విదముగా చర్యలు తీసుకోవడముతో పాటు పాత సిసికెమెరాలపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఈకార్యక్రమంలోజిల్లా యస్‌పితో పటు నంద్యాల సబ్‌డివిజనన ఎయస్‌పి యం. జావలిఅల్ఫోన్స్, రాంజీనాయక్, శ్రీనివాస్ స్పెషలనబ్రాంచీ డియస్‌పి శ్రీనివాసరెడ్డి మరియు సిఐలు, యస్‌ఐలు

# తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యంపై కఠిన హెచ్చరికలు

**: అందరికీ తాగునీరు అందించాలని ఆదేశం**
**: పారిశుధ్య లోపాలపై అప్రమత్తంగా ఉండాలి**




**కర్నూలు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :**
జిల్లాలో తాగునీటి సరఫరా మరియు పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన తాగునీరు, పారిశుధ్య మిషన్ సమీక్ష సమావేశంలో అన్ని మండలాల ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి పరిస్థితులను సమీక్షించారు. జిల్లాలో భూగర్భ జలాల మట్టం తగ్గిపోవడం, బోర్‌వెల్స్ తరచుగా పనికిరాకపోవడం వల్ల తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. తుంగభద్ర డ్యామ్ నుండి విడుదలైన నీటితో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు నింపుకున్నామని, ప్రస్తుతం మళ్లీ నీటి విడుదల కొనసాగుతున్నందున ఆగస్టు చివరి వరకు నీటి కొరత ఉండదని అంచనా వ్యక్తం చేశారు. అయితే నీటి వనరులు ఉన్నప్పటికీ సమస్యలు ఎందుకు వస్తున్నాయో అధికారులను ప్రశ్నించిన కలెక్టర్, క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండి గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ప్రాంతానికి సమానంగా నీరు సరఫరా చేయాలని, ఎక్కడైనా పక్షపాతం లేదా నిర్లక్ష్యం కనిపిస్తే సహించబోమని స్పష్టం చేశారు. పారిశుధ్య నిర్వహణపై కూడా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో చెత్త కుప్పలు పేరుకుపోవడం గమనించామని, వాటిని క్రమం తప్పకుండా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని డిపిఓను ఆదేశించారు. తాను పర్యటించిన సమయంలో కొన్ని ప్రాంతాల్లో చెత్తను సక్రమంగా శుభ్రం చేయకపోవడం, తాగునీరు వృథా కావడం గమనించామని పేర్కొన్నారు. ఒకే ప్రాంతంపై వరుసగా ప్రతికూల వార్తలు వస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాగునీటి సరఫరాలో వివక్ష ఉండకూడదని, ప్రతి ఒక్కరికీ సమానంగా నీరు అందించాలని స్పష్టం చేశారు. ఒక ప్రాంతానికి ఎక్కువ, మరొక ప్రాంతానికి తక్కువగా నీరు సరఫరా చేస్తే చర్యలు తప్పవన్నారు. ఓహెచ్‌ఆర్ ట్యాంకులపై క్లోరినేషన్, బ్లీచింగ్ తేదీలను తప్పనిసరిగా నమోదు చేయాలని, నిర్లక్ష్యం చేస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ మనోహర్, జిల్లా పరిషత్ సీఈఓ రమణా రెడ్డి, డీఎంహెచ్‌ఓ డా. కామేశ్వరరావు, ఐసిడిఎస్ పీడీ విజయ, డిపిఓ భాస్కర్, డీఆర్‌డీఏ పీడీ రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పోరెడ్డి మనోహర్ రెడ్డి

**: కాటసాని రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మనోహర్‌రెడ్డి**



**బనగానపల్లె, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**
కొలిమిగుండ్ల మండలం పోరెడ్డి మనోహర్ రెడ్డిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం సహాయ కార్యదర్శిగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు. ఈ నియామకానికి సహకరించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ని మనోహర్ రెడ్డి పట్టణంలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పోరెడ్డి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇవ్వడానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు

## పారిశ్రామిక వేగం - ఉపాధి అవకాశాల విస్తరణకు కలెక్టర్ పిలుపు

- **భూసేకరణ సమస్యల పరిష్కారానికి చర్యలు**
- **స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు**
- **సింగిల్ డెస్క్ విధానానికి ప్రాధాన్యం : జిల్లా కలెక్టర్**



**నంద్యాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త ప్రతినిధి**
జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసి, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వివిధ ప్రాజెక్టుల ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిపాలనా మరియు స్థానిక సమస్యలపై సమీక్ష చేపట్టారు. సోలార్, విండ్, సీబీజీ, బిఇఎస్ఎస్ వంటి మొత్తం 17 ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీవోలు ప్రాజెక్టుల కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం జనాభాలో 78 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని తెలిపారు. పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లా జిడిపిలో పారిశ్రామిక రంగం వాటా కేవలం 19 శాతం మాత్రమే ఉండగా, వ్యవసాయం 42 శాతం, సేవా రంగం 39 శాతం వాటాను కలిగి ఉన్నాయని వివరించారు. ప్రత్యేకంగా సెకీ ప్రాజెక్ట్ పురోగతిపై సమీక్షిస్తూ, కొలిమిగుండ్ల మండలం ఇటిక్యాల గ్రామంలో ఇప్పటికే 38.10 ఎకరాల భూమి కేటాయించగా, అదనంగా అవసరమైన 9.20 ఎకరాల్లో 6.32 ఎకరాలకు సర్వే పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన భూమికి సంబంధించి తహశీల్దార్ కార్యాలయం నుండి ఎలియనేషన్ లెటర్‌ను త్వరితగతిన పొందాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల భాగంగా గ్రీన్‌కో సంస్థ కటికవానికుంట ప్రాంతంలో సుమారు 4,118 ఎకరాల భూమిని కోరగా, భూమి లభ్యతపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆర్డీఓను ఆదేశించారు. అదేవిధంగా ఏపీ జెన్‌కోకు అవసరమైన రహదారి సౌకర్యం కోసం ప్రభుత్వ భూములను గుర్తించాలని సూచించారు. జిల్లాలో పారిశ్రామిక అవసరాల కోసం దాదాపు 6,000 ఎకరాల భూమి అవసరమని అంచనా వేయగా, ప్రస్తుతం సుమారు 5,800 ఎకరాలు అవసరమని గుర్తించారు. గోరుగట్ల, తట్టెకొండపల్లి, చెన్నకేశవపల్లి ప్రాంతాల్లో సుమారు 7,500 ఎకరాల భూమిని ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిపారు. ఈ భూములు ప్రభుత్వమా, అసైన్డ్ భూములా అన్న విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భూమి కేటాయింపుల ప్రక్రియలో పారదర్శకతను పాటిస్తూ, ఒక వారంలో ఫిజిబిలిటీ రిపోర్ట్, తదుపరి వారంలో ప్రతిపాదనలు సమర్పించి మొత్తం ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. రీసర్వేలో 5 శాతం వరకు వ్యత్యాసాలను అనుమతిస్తూ, అంతకంటే ఎక్కువ ఉంటే కేసు వారీగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన భూమి కేటాయింపులు, పరిపాలనా ప్రక్రియలను వేగవంతం చేసి పెట్టుబడులను ఆకర్షించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు...

## దేవాలయాలు అభివృద్ధి కూటమి తోనే సాధ్యం.

**: ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనగేశ్వర రెడ్డి**



**ఎమ్మిగనూరు రూరల్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**
ఎమ్మిగనూరు నియోజకవర్గం లోని మండలాలు, గ్రామాలలో దేవాలయాలు అభివృద్ధి కూటమి తోనే సాధ్యం అని ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనగేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా మునిసిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎండొమెంట్స్ శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఏఈ, ఈఓ సిబ్బందితో కలిసి దేవాలయాలు అభివృద్ధి పై గోపురాల నిర్మాణం, పెయింటింగ్, కంపౌండ్ వాల్, కళ్యాణ మండపాలు పై ప్రత్యేక దృష్టి సారించారు. నందవరం మండలం గురుజాల రామలింగేశ్వర స్వామి ఆలయం, గోనేగండ్ల మండలం చింతలముని నల్లారెడ్డి స్వామి ఆలయం, ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల చెన్నకేశవ స్వామి ఆలయం, ఎమ్మిగనూరు పట్టణంలోని రామస్వామి ఆలయం, పాత ఆంజనేయ స్వామి ఆలయం, శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. ఈ సమావేశంలో ఎండొమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్, ఏఈ, ఈఓ, సిబ్బంది, ఆలయ పూజారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## డయాగ్నొస్టిక్ బ్లాక్‌లో రోగులకు వేగవంతమైన సేవలు



**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**
కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు డయాగ్నొస్టిక్ బ్లాక్‌లో కీలక చర్యలు ప్రారంభించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు తెలిపారు. శాంపిల్ సేకరణ, రిపోర్టుల పంపిణీ ప్రాంతాల్లో అధిక రద్దీ కారణంగా జాప్యం జరుగుతుండటాన్ని గుర్తించినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో పటిష్టమైన క్యూ పద్ధతిని అమలు చేసి రోగులు వరుసగా సేవలు పొందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దీనివల్ల గందరగోళం తగ్గి సేవలు వేగవంతం అవుతాయని తెలిపారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు సంబంధించిన పరీక్షలను మాతృశిశు ఆరోగ్య బ్లాక్‌లో నిర్వహించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. దీనివల్ల వారికి రద్దీ నుంచి ఉపశమనం కలుగుతుందని వివరించారు. రిపోర్టులు ఆలస్యం కాకుండా సిబ్బంది పనితీరును మెరుగుపరచి, పరీక్షలు పూర్తయిన వెంటనే అందించే విధంగా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. రోగులకు నాణ్యమైన, వేగవంతమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని డాక్టర్ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.

## బనగానపల్లె గ్రామపంచాయతీకి రూ. కోట్లతో నూతన భవన సముదాయం నిర్మాణం

**: ఎంపీడీవో కార్యాలయంలో తాత్కాలికంగా పంచాయతీ కార్యాలయం**




**బనగానపల్లె, ఏప్రిల్ 10 ప్రభాత వార్త:**
బనగానపల్లె పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గ్రామపంచాయతీకి నూతన భవన సముదాయం నిర్మించనున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డి ఆధ్వర్యంలో పాత నవాబు కాలం నాటి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తొలగించి ఆధునిక సదుపాయాలతో కొత్త భవనం నిర్మించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఈ నెల 8వ తేదీ నుంచి ఎంపీడీవో కార్యాలయం పై అంతస్తుకు తాత్కాలికంగా మార్చారు. ప్రస్తుతం అన్ని పంచాయతీ సేవలు అక్కడినుంచే నిర్వహించ బడుతున్నాయి. ఇదే క్రమంలో గ్రామసచివాలయం1 సేవలను పశువైద్యశాల ప్రాంగణానికి మార్చారు. నూతన భవన నిర్మాణం పూర్తయ్యే వరకు ఈ తాత్కాలిక ఏర్పాట్లు కొనసాగనున్నాయి. గ్రామపంచాయతీ ప్రాంగణంలో ఉన్న ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి పార్క్‌తో పాటు సచివాలయం1 భవనాన్ని పూర్తిగా తొలగించి అదే స్థలంలో కోట్ల రూపాయల వ్యయంతో నూతన భవన సముదాయాన్ని నిర్మించనున్నారు. నూతన పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి త్వరలోనే రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డి చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు గ్రామపంచాయతీ మరియు సచివాలయ సేవలు తాత్కాలిక కేంద్రాల నుంచే కొనసాగనున్నాయి.

## మంచి నాయకుని కోల్పోయాం..

**: కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న భూమా జగత్**



**చాగలమర్రి ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**
చిన్న వంగలి గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకుడు , అడ్వకేట్ గురు శేఖర్ రెడ్డి తండ్రి తిరుపాల్ రెడ్డి(82) ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటు అని ఆళ్లగడ్డ నియోజకవర్గం టిడిపి భూమా యువసేన నాయకుడు భూమా జగత్ విఖ్యాతి రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన చాలామరి మండలంలోని చిన్నంపల్లి గ్రామానికి చేరుకుని మృతి చెందిన నాయకునికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. భూమా కుటుంబం ఎల్లవేళలా అందుబాటులో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడిగా తిరుపాల్ రెడ్డి భూమా కుటుంబం వెంటే ఉంటూ అనేక కార్యక్రమాలు నిర్వహించేవారని , అటువంటి నాయకుని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. ఈయన వెంట భూమా యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## హరి హర క్షేత్రాన్ని సందర్శించిన శ్రీవాత్సల్య పీఠాధిపతి



**కోడుమూరు,ఏప్రిల్ 10, ప్రభాతవార్త :**
కోడుమూరు పట్టణంలో పున:నిర్మాణంలో శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయాన్ని శుక్రవారం తిరువణ్ణామలై శ్రీవాత్సల్య పీఠాధిపతి సందర్శించారు. ఆ స్వామి రాక సందర్భంగా ఆలయ కమిటి అధ్యక్షులు ఎద్దుల మహేశ్వరరెడ్డితో పాటు కమిటి సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వార్లతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గత ఆరేళ్ల కాలం నుంచి నిర్విరామమంగా జరుగుతున్న ఆలయ పున:నిర్మాణాలను స్వామి సందర్శించి ఈ నిర్మాణాలు అద్భుతంగా ఉన్నాయని కమిటీ నిర్వాహుకులను అభినందించారు. ఇక్కడ జరుగుతున్న ఆలయ నిర్మాణాలు బావితరాల వారికి స్థిరస్థాయిగా ఈ ప్రాంతంలో నిల్చిపోయే ఉన్నాయన్నారు. అంతే గాక ఆలయ నిర్మాణాల అనంతరం ఇక్కడ నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాలన్ని భక్తులకు అన్నీ సేవా కార్యక్రమాలు ఉచితంగా అందించే కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేని విధంగా ఆచరణలోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. వీటిలో దేవ స్థానంలో నిరంతరం ఉచిత అన్నదానం కార్యక్రమాలు కూడా నిర్వహించే విధానాలను ఏర్పాటు చేయడం మంచి సంకల్పమన్నారు. ఇంతటి సంకల్పానికి దేవ దేవుడి ఆశీస్సులు తప్పక సిద్ధిస్తాయని శ్రీవాత్సల్య స్వామి వారు ఆలయ కమిటి సభ్యులను ఆశ్వీరదించారు. కోడుమూరు హరిహర క్షేత్రాన్ని సందర్శించిన స్వామి వార్లకు అనంతరం ఆలయ కమిటి చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పెనుమాడ రాజశేఖర్, ఎద్దుల సూర్యారెడ్డి, ఎద్దుల సత్యారెడ్డి, వెంకటస్వామి ఆచారి, ఎస్.జి దాము, తిమ్మారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రామక్రిష్ణ యాదవ్, కిశోర్, గంగాధర్, వెంకటరమణ, శ్రీకాంత్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆహార కల్తీలపై.. అవగాహన కార్యక్రమం



**కర్నూలు, అర్బన్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త**
జిల్లాలో ఆహార కల్తీల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్, చైతన్య కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ మేరకు కర్నూలులోని కెవిఆర్ కాలేజీలో ఆహార కల్తీలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆహార కల్తీల స్వరూపం, కల్తీ చేసే విధానాలు, వాటిని గుర్తించే పద్ధతులు, కల్తీ లేని ఆహార లక్షణాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వినియోగదారుల కోర్టు జడ్జి కర్ణం కిషోర్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం ఆహార కల్తీలు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటోందని, కల్తీకి పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు, కేసులు నమోదు చేస్తూ నాణ్యమైన ఆహారం ప్రజలకు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆహార కల్తీ నియంత్రణ అధికారి రాజగోపాల్ మాట్లాడుతూ, ఈ తరహా అవగాహన కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. డీఎస్ఓ రాజా రఘువీర్ మాట్లాడుతూ, కల్తీలపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కఠినంగా వ్యవహరిస్తున్నారని, కల్తీ లేని సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి వినియోగదారుల సంఘాల ప్రతినిధి ఏ. శివమోహన్ రెడ్డి సభాధ్యక్షత వహించగా, వైస్ ప్రిన్సిపల్ ప్రభు చరణ్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో తూనికలు, కొలతల శాఖ అధికారులు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదోని వన్‌టౌన్ ఎస్‌ఐగా విజయ్ నాయక్ బాధ్యతలు స్వీకరణ

**- సీఐ చంద్రశేఖర్ మర్యాదపూర్వక భేటీ**




**ఆదోని క్రైమ్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**
ఆదోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో నూతన సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా నియమితులైన విజయ్ నాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు వీఆర్‌లో పనిచేస్తున్న ఆయనను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఇటీవల ఆదోని వన్‌టౌన్‌కు బదిలీ చేశారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం, వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు పొందారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖలో సమన్వయంతో పనిచేస్తూ పట్టణంలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయాలని ఇద్దరూ చర్చించినట్లు సమాచారం. ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడమే తన లక్ష్యమని ఎస్ఐ విజయ్ నాయక్ పేర్కొన్నారు. సీఐ చంద్రశేఖర్ కూడా కొత్త ఎస్ఐకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, విధుల్లో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు

## గొప్ప మానవతావాది మహాత్మా జ్యోతిబాపూలే

**: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు.**



**కర్నూలు సీటీ ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**
అంటరానితనానికి వ్యతిరేకంగా కుల వ్యవస్థ నిర్మూలనకులింగ వివక్షకు వ్యతిరేకంగా మహిళాభ్యుదయానికి అణగారిన వర్గాల విద్యావ్యాప్తికి ఎనలేని కృషి చేసిన సంఘసంస్కర్తగొప్ప మానవతావాది మహాత్మా జ్యోతిబా ఫూలే అంటూ, ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు కర్నూలు జిల్లా అధ్యక్షులు దర్మేంద్ర కొనియాడారు. ఏప్రిల్ 11 ఫూలే జయంతి ,సామాజిక తత్వవేత్త ఉద్యమకారుదుసంఘ సేవకుడైన మహాత్మా ఫూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలో వెనుకబడిన మాలి కులంలో జన్మించారన్నారు. చిన్నప్పటినుండి పఠనాసక్తి గల ఫూలే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై పట్టు పెంచుకోవడంతో పాటు, శివాజీ జార్జి వాషింగ్టన్ ల జీవిత చరిత్రలచే ప్రభావితుడై, దేశభక్తితో పాటుమంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకున్నారన్నారు. తన బ్రాహ్మణ స్నేహితుని వివాహంలో జరిగిన అవమానం కారణంగా కుల వివక్షకు, బ్రాహ్మణాధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడాలనే దృఢ సంకల్పం ఆనాడే కలిగిందన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని భావించిన ఫూలే, స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ అనేక పాఠశాలలను స్థాపించారన్నారు. 1848 లోనే తన సహచరి సావిత్రిబాయి ఫూలేతో కలిసి దేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలను నెలకొల్పి, తొలి మహిళా ఉపాధ్యాయిని గా తన భార్యతోనే బోధింప జేశారన్నారు. తమ ఇంటి పెరటిలోని బావిలో నీరు తోడుకొని, గాబులో నీటితో స్నానం చేసేలా ఆనాటి దళితులకు అవకాశం కల్పించి, స్వయంగా అంటరానితనాన్ని పారద్రోలారన్నారు. మూఢ నమ్మకాలుఅంధవిశ్వాసాలకు వ్యతిరేకంగా తన జీవితాంతం పోరాడారన్నారు. విద్యను సార్వజనీనం చేసేందుకు తన జీవితాంతం తపించారన్నారు. అందుకోసం అనేక విద్యాలయాలను, ముఖ్యంగా బాలికల పాఠశాలలను నెలకొల్పి విద్యావ్యాప్తికి ఎంతగానో కృషి చేశారన్నారు. వితంతు శరణాలయాలను స్థాపించడమే గాక, ఒక బ్రాహ్మణ వితంతువుకు పుట్టిన బిడ్డ"యశ్వంత్"ను దత్తత తీసుకొని డాక్టర్ గా తీర్చిదిద్ది, ఆపై తన బాటలోనే వైద్య వృత్తిని సామాజిక సేవకు వినియోగింపజేసిన ఘనత ఫూలే దంపతులదన్నారు. పూణే లో ప్లేగు వ్యాధి ప్రబలినప్పుడు స్వయంగా తను తన సహచరి సావిత్రిబాయి ఫూలే లు రోగుల్ని భుజాలపై మోసుకుంటూ ఆసుపత్రులకు తీసుకెళ్లి వైద్యం చేయించి, ఎందరి ప్రాణాలనో కాపాడారన్నారు. బ్రాహ్మణాధిక్యతకు వ్యతిరేకంగాదిగువ కులాల ప్రజలకు సమాన హక్కుల కోసం సత్యశోధక్ సమాజ్ సంస్థను ఏర్పాటు చేసి, వారి అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. గులాంగిరిసేద్యగాడి చెర్నాకోలా వంటి ఎన్నో ప్రసిద్ధ రచనలు చేశారన్నారు. దేశం ఒక గొప్ప మానవతావాదిని కోల్పోయిందని, వారి ఆశయాల లక్ష్యసాధన కోసం బలహీనవర్గాల ప్రజలందరూ వారి జయంతి సందర్భంగా పునరంకితం కావాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు కర్నూలు జిల్లా అధ్యక్షులు దర్మేంద్ర పిలుపునిచ్చారు.